


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 131 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 21-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## వారికి విగ్రహాలు కట్టడం ఏంటి?'

### బల ప్రదర్శనలు చేసి ప్రాణాలు తీసే హక్కు ఎవరిచ్చారు.

బెట్టింగ్ లకు పాల్పడిన వారికి విగ్రహాలు కట్టడమేమిటని మండిపాటు

మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటన పై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు.

బెట్టింగ్‌లో ఆత్మహత్య చేసుకున్న వాళ్లను మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించడం ఏంటని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ప్రశ్నించారు.



మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటన పై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. బెట్టింగ్‌లో ఆత్మహత్య చేసుకున్న వాళ్లను మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించడం ఏంటని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ప్రశ్నించారు.బెట్టింగ్ యాప్‌కు బానిసలైన వారికి విగ్రహాలు కట్టడం ఏంటి? సమాజం ఎటు పోతుందని వైఎస్ షర్మిల నిలదీశారు. మిగతా 2లో

## ఆ ఇద్దరి మృతికి ఆయనదే బాధ్యత

### కమ్మవారిపై ద్వేషంతో అమరరాజాను తరిమేశారు

పల్నాడులో జగన్ పర్యటనపై కన్నా లక్ష్మీనారాయణ తీవ్ర విమర్శలు

ఓదార్పు యాత్రలా కాకుండా యుద్ధానికి వెళ్లినట్లుందని వ్యాఖ్య

నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యకు జగనే నూటికి నూరు శాతం కారణమని ఆరోపణ




## 'రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటో'?



- రేవంత్‌రెడ్డి పేపర్ టైగర్: కవిత
- 'కేంద్ర బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరుతూ తెలంగాణ జాగృతి తరుపున జులై 16,17,18న రైల్వే రోకోలు నిర్వహిస్తాం.
- రైల్వే వ్యవస్థను స్తంభింపజేస్తాం. బనక చర్ల ప్రాజెక్ట్ అపాలంటే ఢిల్లీలో ఉద్యమాలు చేయాలి.
- రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటో? రేవంత్ నల్లమల టైగర్ కాదు..పేపర్ టైగర్ రేవంత్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు.

రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటో? రేవంత్ నల్లమల టైగర్ కాదు.. మిగతా 2లో

## ఉగ్ర పోరులో ఎన్ఎస్జీ సేవలు అభినందనీయం

వచ్చే మార్చి నాటికి నక్సల్స్-రహిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు వంద శాతం పూర్తి నిబద్ధతతో కేంద్రంలో మోదీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 2010తో పోలిస్తే వామపక్ష తీవ్రవాద హింస 83 శాతం తగ్గిందని మోదీ ప్రభుత్వ రణ నీతి , సుస్థిర పాలన విధానాల ఫలితంగానే ఈ మార్పు వచ్చిందన్నారు. ఇది కేవలం ఒక సంకల్పమే కాదని, ఒక ఉద్యమంగా కొనసాగుతోందన్నారు.



వచ్చే మార్చి నాటికి నక్సల్స్-రహిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు వంద శాతం పూర్తి నిబద్ధతతో కేంద్రంలో మోదీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 2010తో పోలిస్తే వామపక్ష తీవ్రవాద హింస 83 శాతం తగ్గిందని మోదీ ప్రభుత్వ రణ నీతి , సుస్థిర పాలన విధానాల మిగతా 2లో

## గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం

గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్

హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

నైపుణ్యాభివృద్ధికి రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్న సీఎం

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడి

ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు

జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు."గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం.

. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోంది.

- పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం
- తెలంగాణకు ద్రోహం చేస్తోంది కిషన్ రెడ్డే
- హైదరాబాద్‌లో గూగుల్ సంస్థకు మా 'వాళ్లే' పోటీ!
- డిజిటల్ భద్రతే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశం
- నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం

ప్రపంచంలో ఇది నాలుగో సెంటర్ కావడం విశేషం. ఏషియా పసిఫిక్ రీజియన్‌లో సురక్షిత డిజిటల్ సేవలు అందించడమే లక్ష్యంగా దీన్ని ప్రారంభించారు. దీంతో ఐటీ రంగంలో వేల సంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.



హైదరాబాద్: ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా మిగతా 2లో

## జగన్ దిగజారుడు రాజకీయాలకు ఇదే నిదర్శనం



- మాజీ సీఎం జగన్ సత్తెనపల్లి, పల్నాడు ప్రాంతాల్లో పర్యటించారు.
- ఈ సందర్భంగా ఆయన తన నేతలు కార్యకర్తలతో వ్యవహరించిన తీరును రాష్ట్ర ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మిగతా 2లో

## ఇరాన్ ఎప్పటికీ లొంగిపోదు



ఇరాన్ ఇజ్రాయెల్ వివాదం వేళ ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఇరాన్ ఇజ్రాయెల్ వివాదం వేళ ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఎప్పటికీ లొంగిపోదని, ఎవరి ఒత్తిడికీ తలొగ్గదని స్పష్టం చేశారు. మిగతా 2లో

## ఇరాన్‌పై దాడి.. నేనేం చేస్తానో ఎవరికీ తెలియదు

ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న ఘర్షణల్లో అమెరికా జోక్యం చేసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ హెచ్చరించిన సంగతి తెలిసిందే.



ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న ఘర్షణల్లో అమెరికా జోక్యం చేసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇరాన్ సుప్రీం లీడర్ మిగతా 2లో

## ప్రశ్నిస్తానన్న పవన్.. ఏమైపోయావ్?



- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలు మోసపోయారని.. రాష్ట్రంలో ఎక్కడ అన్యాయం జరిగిన ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఏమైపోయారంటూ మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ నిలదీశారు. మిగతా 2లో

ఏపీ మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటనలో భాగంగా వైసీపీ శ్రేణులు అత్యుత్సాహం ప్రదర్శించారు.

ఈ క్రమంలో రెచ్చగొట్టే ఫ్లకార్డులు ప్రదర్శించారు.

దీంతో పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ క్రమంలో పలువురిపై కేసు నమోదు చేశారు.

ఈ నేపథ్యంలో మాజీ సీఎం జగన్ పోలీసులు కేసు నమోదు చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

పుష్ప సినిమాలో డైలాగులు పెట్టడం తప్పా అని ప్రశ్నించారు.

మనం ప్రజాస్వామ్యం లో ఉన్నామా? అంటూ మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు.

## మోడీతో భేటీ నా జీవితంలో కీలక మలుపు

### అలా మాట్లాడటం కరెక్ట్ కాదు'

### మా ప్రభుత్వంలో ఎవరిపైనా కక్షసాధింపులు ఉండవు

ఏపీ మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటనలో భాగంగా వైసీపీ శ్రేణులు అత్యుత్సాహం ప్రద ర్శించారు. ఈ క్రమంలో రెచ్చగొట్టే ఫ్లకార్డులు ప్రదర్శించారు.

మిగతా 2లో

ప్రధాని మోడీ తో భేటీ తన జీవితంలో కీలక మలుపు అని, మాటల్లో వర్ణించలేనని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు.ఢిల్లీ లో పర్యటిస్తున్న ఆయన పలువురు కేంద్రమంత్రులను కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపాదనలు, విజ్ఞప్తులను వారి దృష్టికి తీసుకెళ్లారు.




## ప్రజాస్వామ్యాన్ని రప్పా రప్పా నరుకుతారా?



- ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ సత్తెనపల్లి నియోజకవర్గంలో పర్యటించిన విషయం తెలిసిందే.
- ఈ క్రమంలో జగన్ పర్యటన నేపథ్యంలో వైసీపీ శ్రేణులు అత్యుత్సాహం ప్రదర్శించారు.
- 2029 తామే అధికారంలోకి వస్తామని, అప్పుడు ఒక్కొక్కడిని యాట తలలు నరికినట్లు నరుకుతామంటూ రెచ్చగొట్టే ఫ్లకార్డులు ప్రదర్శించారు. మిగతా 2లో

అఖండ భూమి

శనివారం 21-06-2025

# చంద్రబాబు ఆశయం యోగాంధ్ర జగన్ లక్ష్యం నేరాంధ్ర : ప్రత్తిపాటి

కూటమిప్రభుత్వం రాష్ట్రప్రగతికి తపనపడుతుంటే.. జగన్ ఏపీవినాశనానికి పాటుపడుతున్నాడు

భవిష్యత్ లో జగన్ ...తన పార్టీవారికి ప్రపంచ ప్రఖ్యాత నేరగాళ్లతో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తాడేమో?



**చిలకలూరిపేట జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** బర్లీ పొగాకు రైతుల్ని ఆదుకునే దిశగా ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభించడం శుభపరిణామం. ఎన్నాళ్లనుంచో బర్లీ పొగాకు రైతులు పడుతున్న ఇబ్బందులకు ప్రభుత్వం పరిష్కారమార్గం చూపింది. ప్రభుత్వం చేపట్టిన కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా, రైతులకు ఇబ్బందులు లేకుండా అన్నిచర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని కోరుతున్నాం. రైతులు కూడా అధికారుల సూచనల ప్రకారం తేమశాతం..బేళ్లు కట్టుడుతో పాటు. నిర్ణీతబరువు ప్రమాణాలు పాటిస్తూ, బేళ్లను సకాలంలో మార్కెట్లకు తరలించి, మంచి ధర లభించేలా చేసుకోవాలి. జగన్ ప్రభుత్వంలా రైతుల్ని వంచించడం... వారిని ఆత్మహత్యలకు ప్రేరేపించి, రైతు కుటుంబాలను రోడ్లపాలు చేయడం లాంటివి కూటమిప్రభుత్వం చేయదని చెప్పడానికి పొగాకు కొనుగోళ్లే నిదర్శనం. సమస్యల్ని రాజకీయం చేసి, లబ్ధిపొందాలనే ఆలోచన తప్పు... పరిష్కరించి ప్రజలకు మేలు చేయడం జగన్ కు తెలియదు. వైసీపీ హాయాంలో గిట్టుబాటుధర.. ధరల స్థిరీకరణ నిధి కేవలం దస్త్రాలకే పరిమితమైతే... పంటలబీమా... రైతు భరోసా ప్రకటనల్లో గొప్పగా..క్షేత్రస్థాయిలో చప్పగా అమలైంది. ఇచ్చిన మాట ప్రకారం పొగాకు కొనుగోళ్లు చేపట్టిన ప్రభుత్వానికి. ముఖ్యమంత్రికి రైతాంగం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం.

**చంద్రబాబు యోగాంధ్ర అంటుంటే..జగన్ నేరాంధ్ర అంటున్నాడు**

చంద్రబాబు ఆశయం యోగాంధ్ర అయితే.. జగన్ లక్ష్యం నేరాంధ్ర. రాష్ట్ర ప్రగతికి... పునర్నిర్మాణానికి కూటమిప్రభుత్వం కృషిచేస్తుంటే, ఏపీ వినాశనమే ధ్యేయంగా జగన్ పాటుపడుతున్నాడు. ప్రజావేదిక విధ్వంసంతో కొత్తగా పాలన ప్రారంభించినప్పుడే జగన్ మనస్తత్వం ఏమిటో ప్రజలకు అర్థమైంది. అలాంటి వ్యక్తి నుంచి మంచిని.. మానవత్వాన్ని ఆశించడం పిచ్చితనమే అవుతుంది. గతఎన్నికల్లో ప్రజలు వైసీపీని రప్పా...రప్పా అని రప్పాడించి 11కు పరిమితం చేసినా జగన్ తలబిరుసు తగ్గలేదు. నేరస్తులు.. రౌడీలు... ఖూనీకోర్లకు వత్తాసుపలుకుతున్న జగన్ తన పార్టీ పేరును, గుర్తుని కూడా వారి ఆలోచనలు..సూచనల ప్రకారం మార్చుకుంటే మంచిది. భవిష్యత్ లో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన నేరస్తులతో తన పార్టీ శ్రేణులకు జగన్ ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించినా ఆశ్చర్యం లేదు. “ అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో ఎద్దేవాచేశారు.

# పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

బహిరంగంగా మద్యం సేవిస్తే చర్యలు

నిరంతరం వాహనతనిఖీలు

అర్బన్ సీఐ పి రమేష్



**చిలకలూరిపేట జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణకు పట్టణ ప్రజలు సహకరించాలని అర్బన్ సీఐ పి రమేష్ కోరారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణంలోని నానాటికి ట్రాఫిక్ సమస్య జటిలంగా మారుతున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ సహకారంతో పలు సంస్కర్ణలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు సమస్య తీవ్ర దృష్ట్యా పట్టణ పరిధిలో మరికొంతమంది సిబ్బందిని ట్రాఫిక్ నియంత్రణ కోసం కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఇంటి నుంచి బయటకు వచ్చే క్రమంలోనే వాహనానికి సంబందించిన అన్ని రకాల పత్రాలను వెంట ఉంచుకోవాలని కోరారు. ఎంతో మంది రోడ్డు ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడటమో, క్షతగాత్రులగా మారటమో నిత్యం జరుగుతుందని హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనాలను అతివేగంగా నడపటం, విన్యాసాలు చేయడం, ఇతరులకు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వాహనాల తనిఖీ నిరంతం కొనసాగుతుందని, పోలీసులు అడిగి నప్పుడు వాహనం తాలుకు ధృవపత్రాలు చూపించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలో గంజాయి విక్రయాలు, సేవనం జరిగితే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, బహిరంగంగా మద్యం సేవిస్తూ పట్టుబడ్డా వారిపై కేసులు నమెదు చేయడం జరుగుతుందన్నారు. సురక్షిత ప్రయాణానికి ట్రాఫిక్ నిబంధనలు పాటించటమే మార్గమని తెలిపారు.

# అనంతపూర్ సర్వజన వైద్యశాల ( జిహెచ్ )సూపరిండెంట్ గా డాక్టర్ ఎం ఆత్మరాం



**అనంతపురం ( ఏబీ నెట్వర్క్ )జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** అనంతపూర్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ గా వైద్యులు ఆర్తో నిపుణులు అయిన డాక్టర్ ఎం. ఆత్మరామ్ నేడు తన కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అఖండ భూమి ప్రతినిధి తో మాట్లాడుతు. ఇదే హాస్పటల్లో పనిచేయడం తనకు లాభించే అంశమని ఇక్కడున్న సమస్యలపై తనకు అవగాహన ఉందని ముఖ్యంగా సదరం సర్టిఫికెట్ల ఇష్యూలో ఎదుర్కొంటున్న సమస్యలపై సత్తెరమే దృష్టిసారించి వాటి పరిష్కారం కి కృషి చేస్తానని.పారిశుధ్యం మీద కూడా ప్రధాన ద్రుష్టి సారిస్తా అని . పార్కింగ్ సమస్య కూడా మిగతా అధికారులతో చర్చించి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని. ఆసుపత్రికి వచ్చే రోగులకు మరింత తొందరగా సేవలు అందించేలా కృషి చేస్తానని. సీనియర్లు జూనియర్లు అని లేకుండా అన్ని విభాగాల అధిపతులందరినీ కలుపుకొని కలుపుకొని రాష్ట్రంలోనే మెరుగైన వైద్యశాలగా అనంతపూర్ జిజిహెచ్ అనే ఉంచడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలియజేశారు బాధ్యతలు స్వీకరించిన హాస్పటల్ సిబ్బంది మరియు ఇతర డాక్టర్లు పుష్ప గుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో అక్రమ ఫీజుల దందా ఆపాలి




ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి” కూడ రాధాకృష్ణ “డిమాండ్

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** ఆదివాసిఏజెన్సీ ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థల్లు అమాయక ఆదివాసులు నుండి వేలాది రూపాయలు విద్యార్థుల ఫీజులు రూపంలో అక్రమంగా వసూలు చేస్తుకోట్లకు పడకలెత్తుతున్నారని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో శుక్రవారం తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ. మాట్లాడుతూ: విద్యార్థులు ప్లే స్కూల్ నుండి టెన్త్ వరకు సంవత్సరానికి ఫీజు 20వేల రూపాయల నుండి 35,40 వేల రూపాయల వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, అదే కాకుండా, విద్యార్థుల బుక్స్ పేరుతో ప్లే స్కూల్ , యూకేజీ నుండే టెన్త్ వరకు 2,500 రూపాయల నుండి దాదాపు 6,000 రూపాయలు వరకు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. అలాగే యూనిఫామ్, మరియు బెల్టు, టోపీ, ఐడి కార్డుల పేరుతో మళ్లీ అదనంగా వేలాది రూపాయలు దోచుకుంటున్నారని, వారన్నారు అది ఎలా ఉండగా విద్యార్థులకు సబ్జెక్ట్ టీచర్స్ తో చదువులు బోధించవలసి ఉండగా, విద్య అర్హతలు లేని ఉపాధ్యాయులతో చదువులు చెప్పిస్తున్నారని, ఫీజులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ పిల్లల చదువులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు ముఖ్యంగా, పిల్లలు పూర్తిస్థాయిలో బుక్కు పట్టి చదివే పరిస్థితి లేదని వారన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల పేరుతో దోపిడీ ఆపాలని దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమ ఫీజుల దోపిడీ ఆపాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఆందోళనలు చేయవలసి ఉంటుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కృష్ణారావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ పట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం







**( ఆత్మకూర్) శ్రీశైలం, జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా, శ్రీశైలం నియోజకవర్గం, ఆత్మకూరు పట్టణం లో, భారతదేశపు ప్రధానమంత్రి,నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆత్మకూరు పురపాలక సంఘం కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన, 11, వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్న జాతీయ మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా శారీరక ఆరోగ్యముతో పాటు మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని అందువల్ల అందరూ ప్రతి రోజు యోగా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈరోజు చాలామంది మహిళలు యోగాలో పాల్గొనడం జరిగింది ని జాతీయ మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా తెలిపారు ,,,

## డాక్టర్ ఝాన్సీ రాణి బదిలీ

# బాధాకరం ఆమె సేవలు అమోహం



**సున్ని పెంట జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** ఝాన్సీ రాణి బదిలీ అయిన సందర్భంగా సన్మానించిన హాస్పిటల్స్ సిబ్బంది శ్రీశైలం ప్రాజెక్టు నీలం సంజీవరెడ్డి సాగర్ ప్రాజెక్ట్.సుండి పెంట గ్రామంలో ప్రభుత్వ కమిటీ హెల్త్ సెంటర్ ముందు. గత రెండు సంవత్సరాల నుండి ప్రజలకు మహిళలకు సేవలందించిందని. నిరుపేద గిరిజన కుటుంబాలను పలకరించి వారికున్న సమస్యలు తెలుసుకొని వైద్య సేవలు ప్రజలకు అందించిందని డాక్టర్ ఝాన్సీ రాణి..బదిలీ అయిన సందర్భంగా. ఆమె బదిలీ చాలా బాధాకరమని. ప్రజలకు వైద్యం అందించే దానిలో ముందుండే వ్యక్తి అయిన తర్వాత డాక్టర్ అని ఆమె సేవలు కొనియాడారు తదుపరి ఆమెకు సాలువ కప్పి సన్మానించిన. సున్నిపెంట ప్రభుత్వ డాక్టర్లు. వారి, సిబ్బంది. డాక్టర్ యజ్ఞ బ్రహ్మ ప్రసాద్ డెంటిస్ట్. డాక్టర్ సంగీత, డాక్టర్ శ్రీకాంత్., పేరా మెడికల్ సిబ్బంది. వేణుగోపాల్, నాయుడు నర్సింగ్ సిబ్బంది సౌభాగ్య. మధు. రాజేశ్వరి మల్లేశ్వరి. ఫార్మసిస్ట్ అనసూయమ్మ. నవీన జ్యోతి ల్యాబ్ సిబ్బంది,శివప్రసాద్ ఆర్ఎంపీ డాక్టర్ వేణుగోపాలు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్.సుబ్బలక్ష్మి. మూగమ్మ. సుబ్బరాయుడు,స్వాములు. మల్లికార్జున, మణికంఠ. పారిశుద్ధ్య కార్మికులు,విశ్రాంతమ్మ, సునీతమ్మ,మరియమ్మ, నారాయణమ్మ., తదితరులు ఆమెకు సన్మానం కార్యక్రమంలో పాల్గొన్నారు

## పుర ప్రజలందరు యోగ కారక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలనీ మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి



**చిలకలూరిపేట జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో 2025 జూన్ 21వ తేదీన, ఉదయం 6:30 గంటలకు రైతు బజార్ రోడ్డు నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరగనుందనీ. మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు తెలిపారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూశారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందనీ. నిత్యజీవితంలో ఒత్తిడి, ఆందోళనలను తగ్గించి, ఇటువంటి మహత్తరమైన యోగాను ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామునీ. చిలకలూరిపేట పురపాలకసంఘం పుర ప్రజలందరినీ ఈ యోగా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని, దీనిని విజయవంతం చేయవలసిందిగా కోరారు. యోగా ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, సామూహికంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా సమాజంలో ఐక్యతను, ఆరోగ్యం పట్ల అవగాహనను పెంపొందించిన వారమవుతామునీ.పట్టణ ప్రజలందరూ ఈ యోగా దినోత్సవానికి విచ్చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్, పి శ్రీహరి బాబు తెలిపారు.

# యోగాభ్యాస ఫలితాలు ప్రజలకు తెలియచేయండి : ప్రత్తిపాటి

సామాన్యులు..ముఖ్యంగా మహిళలు యోగా విశిష్టత తెలుసుకోవాలి..





**చిలకలూరిపేట జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** నిత్యం యోగాను అభ్యసించడం వల్ల శరీరంలో కలిగే మార్పులు.. ఫలితాల గురించి ప్రజలు తెలుసుకోవాలని, ముఖ్యంగా మహిళలు యోగాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ఆ విద్య యొక్క విశిష్టతను సామాన్యులకు అర్థమయ్యేలా వివరించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శుక్రవారం విశాఖలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు క్యాంప్ కార్యాలయంలో యోగాంధ్ర నిర్వహణపై మంత్రులు పార్థసారథి, సత్యకుమార్ యాదవ్ లు, మాజీమంత్రి సుజయ్ కృష్ణ రంగారావు, చైర్మన్ ప్రణయ్ గోపాల్, అధికారులు.. స్థానిక వార్డు నాయకులతో నిర్వహించిన సమీక్షలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ... ఎప్పుడూ లేనివిధంగా ముఖ్యమంత్రి యోగాను ఎందుకింతగా ప్రజలకు చేరువచేయడానికి ప్రయత్నిస్తున్నారో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. సామాన్యులు.. ముఖ్యంగా మహిళలు యోగాపై ఆసక్తి పెంచుకొని ఆచరణలో పెడితే ప్రజల్లో దానిపై సహజంగానే ఆసక్తి కలుగుతుందన్నారు. అప్పుడే ప్రభుత్వం తలపెట్టిన యోగాంధ్ర లక్ష్యం నెరవేరుతుందని ప్రత్తిపాటి చెప్పారు. ఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతగా ఉపయోగపడుతుందో ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని, అప్పుడే భారతీయ సంప్రదాయ విద్యకు నిజమైన సార్థకత లభిస్తుందన్నారు.

# మండలాభివృద్ధికి కృషి చేయాలి

ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి







**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని నాతవరం మండలం ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అన్నారు శుక్రవారం నాతవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం లో ముందుగా వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికను చదివి వివరించారు అనంతరం వివిధ సమస్యలపై సర్పంచులు ఎంపీటీసీలు మాట్లాడారు గ్రామాలలో ఏ విధమైన సమస్యలు లేకున్నా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజాప్రతినిలను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్ళవలసిన బాధ్యత ఎంతైనా ఉందని ఎంపీపీ సాగిన లక్షణం మూర్తి అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషశ్రీ జడ్పిటిసి కాపారపు అప్పలనర్స ఏవో పార్థసారథి డిటి వాసు వివిధ శాఖల అధికారులు గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సున్నిపెంట,ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బాలి క ల కు మాత్రమే. మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరకు రంగం సిద్ధం






**శ్రీశైలం మండలం సున్నిపెంట ఐటీడీఏ జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం మండలం నుండి పెంట గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కేవలం బాలికలు మాత్రమే. 1 నుండి. 9, క్లాసుల వరకు భర్తికి రంగం సిద్ధం %ూ. ాజ. దీజ% మైనారిటి మరియు %ాజ% వారి కి కూడాభర్తీకి ధర ఖాస్తులు ఆహ్వానిస్తురు. స్కూల్ తో పాటు. హస్టల్ సౌకర్యం కలదని ప్రధానో పాధ్యాయు రాలు %ఖ%. ప్రసన్న లక్ష్మి తెలిపారు శ్రీశైలం మండలంలో ఇంత వరకు బాలికలకు ప్రత్యేకంగా వారి కోసం స్కూల్ మరియు హాస్టల్ సౌకర్యంలేదు. స్థానిక పేద ప్రజల ఆడపిల్లను బయటకు పంపించలేని పరిస్థితి లో ఈ అవసరాన్ని గుర్తించి ప్రభుత్వం తరుపున మన నంధ్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి మరియు %×.ı.ఐ.ాూ% ప్రాజెక్టు అధి కారి కె. వెంకట శివ ప్రసార్ మరియు స్థానిక శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వారి చొరవతో బాలికలకు హాస్టల్ వసతికి ఈ మహోన్నత ఏర్పాటు జరగతోందని వారి ఆధ్వర్వంలో జనరల్ క్యాటగిరి వారికి తగిన సీట్లు కేటాయింపులు ,ఉంటాయని బాలికలకు ఇది మహోన్నతమైన అవకాశమని తదుపరి పదోవ తరగతికూడా ప్రవేశపెట్టడం జరగనుందని అడ్మిషన్స్ జరుగుతున్నాయని ప్రతి ఒక్క బాలిక ఒకటి, నుంచి తొమ్మిది వరకు, అడ్మిషన్స్ పొందే అవకాశం ఉందని ప్రధానోపాధ్యాయులు కె ప్రసన్నలక్ష్మి తెలిపారు

# న్యాయవాదిపై అన్ పార్లమెంటరీ పదాలు వాడుతూ దుర్భాషలాడిన దానికి నిరసన

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలోవిధులు బహిష్కరించిన న్యాయవాదులు

న్యాయమూర్తులకు విజ్ఞాపన పత్రం అందజేత..



**చిలకలూరిపేట జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించిన న్యాయవాదులు విధులను బహిష్కరించినట్లు బా అధ్యక్షులు జి.వి.హెచ్. ఎస్ . ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ వేణుబాబు అతని కుటుంబంపై విశాల్ మార్ట్ లో జరిగిన ఘటనకు సంబంధించి పోలీస్ స్టేషన్ ఎఫ్ ఐ ఆర్ నమోదు కాగా నమోదు చేసిన పోలీసుల పైన,బాధితుడు వేణు బాబుపై అక్కడే ఉన్న పలువురుపై శిరీష భాయ్ అనే మహిళ కొంత మందిని వెంట వేసుకొని పోలీస్ స్టేషన్లోనే పోలీసుల సమక్షంలో పోలీసు స్టేషన్, పోలీసులు ,లాయర్లు అన్న కనీస మర్యాద లేకుండా ఆన్ పార్లమెంటరీ పదాలు వాడుతూ ఇష్ట రీతిన దుర్భాషలాడినందుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసి విధులు బహిష్కరించి గౌరవ న్యాయమూర్తులకు విజ్ఞాపన పత్రాన్ని అందజేసినట్లు బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

# మంత్రి నాదెండ్ల మనోహర్ను కలిసిన నర్సీపట్నం జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నర్సీపట్నం జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర శుక్రవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువతో సత్కరించారు. అనంతరం మంత్రి మనోహర్ తో నర్సీపట్నం నియోజకవర్గ పార్టీ విషయాలపై కొద్ది సేపు చర్చించారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతంకు తీసుకోవాల్సిన చర్యలను మనోహర్ సూచించినట్లు సూర్యచంద్ర చెప్పారు.

అఖండ భూమి

శనివారం 21-06-2025

## రెవిన్యూ దినోత్సవ నిర్వహించిన తాసిల్దార్ ఏ వేణుగోపాల్





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం రెవెన్యూ దినోత్సవం సందర్భంగా నాతవరం తాసిల్దార్ ఏ వేణుగోపాల్ రెవిన్యూ డే తన సిబ్బందితో కలిసి నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రెవిన్యూ డే గురించి ప్రతిజ్ఞ చేసి ప్రతిక్షణం ప్రజాసేవలో రెవెన్యూ శాఖ ఉంటుందని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో డిపి వాసు రి సర్వే డీటీ వేముల శివ వివిధ గ్రామ రెవిన్యూ వీఆర్వోలు వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది గ్రామ వార్డు సచివాలయ సర్వేలు పాల్గొన్నారు

## రైతులకు సబ్సిడీపై డ్రోన్ అందజేత



**తుగ్గలి జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు ఇచ్చి వారికి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని టీడీపీ నాయకులు పాటిల్ ఈశ్వర్ రెడ్డి అన్నారు. పగిడిరాయి గ్రామంలో శుక్రవారం డ్రోన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వారు ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయశాఖ ద్వారా మంజూరైన డ్రోన్ పరికరాన్ని రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు అలాగే కిసాన్ డ్రోన్ గ్రూపు కన్వీనర్ వీరభద్ర రెడ్డి కో కన్వీనర్ గువ్వల నాగార్జున అలాగే గ్రూపు సభ్యులు ఎర్రమీసాల సుంకయ్య , మహేష్ సుంకన్న, లాలప్ప, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ భాను ప్రకాష్ రెడ్డి, డ్రాగో డ్రోన్ సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ రాజు నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి మల్లేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు నాగార్జున, రవి, గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు గారు మాట్లాడుతూ రైతులందరూ తమ పొలాలలో డ్రోన్ పిచికారి ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించడం జరిగింది. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**వేపాడ జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ హై స్కూల్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు బీఫ్ సభ ఏర్పాటు చేసే ఘనంగా సన్మానించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిపిఏ రాజు తెలిపారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు శ్రీను,రవి శంకర్, గౌరీ, విజయ భవానిలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు సాదరంగా వీడ్కోలు పలికారు. అలాగే బదిలీ ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులందరికీ రూ.10వేల విలువైన విద్యా కిట్లను అందజేశారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కలర్ పార్టీ స్వాగతంతో మొదలైన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎన్. నాగభూషణరావు, మండల విద్యా శాఖాధికారి – 2 పి. బాల భాస్కరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి జగన్నాథరావు, భారత్ స్కౌట్స్, గైడ్స్ ఇంచార్జి రమేష్ నాయుడు , సన్యాసిరావు, నాయి మున్నీషా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్టాలు, పాఠశాల భద్రత రక్షణ ఇంచార్జి ఉపాధ్యాయులు ఎస్. గోవిందరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాయితీపై వరి విత్తనాలు పంపిణీ



**వేపాడ జూన్ 20:** – మండలంలోని వావిలపాడు రైతు భరోసా కేంద్రంలో రాయితీపై రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని టిడిపి నాయకులు గుంటపల్లి దేముడు నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా రైతు బరోసా కేంద్రంలో స్వర్ణ, సాంబమసూరి, 1121 రకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని గ్రామ సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ గోపాలకృష్ణ తెలిపారు. వరి విత్తనాలు కావలసిన రైతులు తమ ఆధార్ కార్డుతో పాటు పాసుబుక్కు లేదా వన్ బితో రైతు భరోసా కేంద్రంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీల రాజేశ్వరి, నీటి సంఘం ఉపాధ్యక్షుడు నవుడు దేవుడు బాబు,గ్రామ పెద్దలు సబ్బవరపు అప్పలనాయుడు, బీల సతీష్, గండి వెంకటరావు, చీపురుపల్లి వెంకు నాయుడు,చల్ల రామ్మూర్తి, బూడి వెంకట్రావు, మహిళ రైతులు పాల్గొన్నారు.

### నాతవరం మండలం నుండి
## యోగాంధ్రకు బయలుదేరి నాయకులు

**బస్సులను ప్రారంభించిన తాసిల్దార్ ఏ వేణుగోపాల్**



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నుండి శుక్రవారం విశాఖపట్నం లో జరిగే జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా బస్సులు బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమాన్ని తాసిల్దార్ ఏ వేణుగోపాల్ ప్రారంభించి పంపడం జరిగింది నాతవరం మండలంలో గల 31 గ్రామపంచాయతీ నుండి తండాపుతాండాలుగా యోగ సభకు నాయకులు ప్రజలు బయలుదేరి వెళ్లడం జరిగింది

## తలసేమియా చిన్నారికి బి పాజిటివ్ రక్తం అందజేత.

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన రుశ్విక (7) సంవత్సరాల చిన్నారి తల సేమియా వ్యాధితో బాధపడుతున్నడంతో ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తం హైదరాబాద్ లో దొరకకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వారికి కావలసిన బి పాజిటివ్ రక్తాన్ని తల సేమియా సికిల్ సెల్ సొసైటీ ద్వారా సకాలంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 250 మంది చిన్నారులు భయంకరమైన తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారి ప్రాణాలను కాపాడాలంటే వారికి జీవితాంతం 15 రోజులకు ఒక యూనిట్ రక్తాన్ని అందజేయాలని లేకపోతే వారి ప్రాణాలను కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు,అందుకోసమే రాష్ట్రవ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాల ఏర్పాటు చేస్తూ వారి ప్రాణాలను కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

# మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో కమిషనర్ ఆర్డీఓ లకు వినతి





**బెల్లంపల్లి జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పలు బస్థులల్లో పందులు విచ్చలవిడిగా తిరుగుతూ ఇండ్లల్లోకి చొరబడుతున్నాయని శుక్రవారం స్థానిక మున్సిపల్ కమిషనర్,ఆర్డీఓలకు మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏఎంసీ నుండి శాంతి ఖని గని కి వెళ్లే దారిలో పందులు,కుక్కలు అడ్డదిడ్డంగా తిరుగుతున్నాయి,అందువల్ల కార్మికులు డ్యూటీలకు వెళ్లి వచ్చే సమయంలో మోటార్ సైకిళ్లకు అడ్డంగా రావడం వలన కార్మికులకు ప్రమాదసలు జరుగుతున్నఎన్నారు.చాలామంది కార్మికీలు చావు అంచులవరకు వెళ్లి వచ్చినవారున్నారన్నారు.అదేవిదంగా బుధవారం స్కూల్ కు వెళ్లి ఆటోలో ఇంటికి తిరిగి వస్తున్నా సమయంలో సుభాష్ నగర్ సమీపంలో స్కూల్ ఆటోకు పంది అడ్డురావడంతో పందిని తప్పించే ప్రయత్నంలో ఆటోలో నుండి 5 సంవత్సరాల విద్యార్థి కిందపడి మరణించడం జరిగింది.ఇది కేవల%శీ% పందులు,కుక్కల వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.కుక్కలపై పందులపై తగు చర్యలు మున్సిపల్ సిబ్బంది తీసుకోకపోవడం వల్లనే కార్మికులు డ్యూటీలకు వెళ్లే సమయాలల్లో విద్యార్థులు స్కూల్ కి వెళ్లే సమయాలల్లో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.ఈ ప్రమాదాలల్లో కాళ్లు చేతులు విరిగినవాళ్ళున్నారు.అలాగే ప్రాణాలుకోల్పోయిన వాళ్ళు ఉన్నారన్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు,అర్కిళ్ల దుర్గయ్య కార్యదర్శి,కోళ్ల రమేష్ ఉపాధ్యక్షుడు,కుష్ణపల్లి నారాయణ సీనియర్ నాయకులు,ఆకునూరి రాజ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి,కల్లెపల్లి నవీన్ నియోజకవర్గ అధ్యక్షులు,గోగార్ల శంకర్ చేరికల ఇంచార్జి,సంగే సారయ్య పట్టణం వర్కింగ్ ప్రెసిడెంట్,గోగార్ల రమేష్ సీనియర్ నాయకులు,ఎల్తూరు సురేష్,ఆరెపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు...

# బ్యాంకులలో బీమాతో ఖాతాదారులకు ధీమా

**విశాఖ రీజినల్ మేనేజర్ చిరంజీవి వెంకటేష్లు.**



**వేపాడ జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** బ్యాంకు ఖాతాదారులు ఇన్సూరెన్స్ బీమా చేసుకోవడంతో కుటుంబానికి ధీమా ఉంటుందని ఏపీజీబీ విశాఖ రీజనల్ మేనేజర్ చిరంజీవి వెంకటేష్ అన్నారు.వల్లంపూడి గ్రామ సచివాలయంలో శుక్రవారం సాయంత్రం వేపాడ బ్రాంచ్ మేనేజర్ సునీత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గ్రామానికి చెందిన తమనాన వెంకటరావు గత ఏడాది జూన్లో ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోవడంతో ఎస్బిఐ లైఫ్ జిపిఐ పథకంలో రూ.20 లక్షల చెక్కును మృతుడు భార్య ఇందుకు ఆర్.ఎం చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులు ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు.ఖాతాదారులకు ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదానికి జిపిఐ తోపాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో చేరాలని సాధారణ మరణంకు పి.ఎం జే.జే.బి.వై. ఇన్సూరెన్స్ తీసుకుని కుటుంబానికి భరోసా కల్పించాలన్నారు. గ్రామీణ బ్యాంకులో వ్యవసాయ రుణంతో పాటు బంగారు రుణం మహిళా రుణాలు తదితర పూర్తి స్థాయిలో సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. వల్లంపుడిలో వెంకట్రావు భీమా పొందడం వలన కుటుంబానికి రూ 20లక్షలు చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ప్రతి ఖాతాదారుడు ఇన్సూరెన్స్ పాలసీ విధిగా తీసుకొని కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ చీఫ్ మేనేజర్ శుక్ల, ఎఫ్ఐసి స్వాప్న్, ఛానల్ మేనేజర్లు మాధవరావు, భాను చంద్ర నాయుడు, ఏపీజీబీ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ అరుణ్ కుమార్ క్యాషియర్ చంద్రబాబు నాయుడు మహేష్ సి ఎస్ పి లు ఈశ్వరరావు శారద బంగారమ్మ త్రినాధమ్మ సత్యనారాయణ దేవి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**గుండారాపు ఈశ్వర్ బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి**



**యర్రగొండపాలెం జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ యోగా డే సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పుల్లలచెరువు మండలం చాపల మడుగు వద్ద యోగా కార్యక్రమాలను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నారు రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడడం జరుగుతుంది. యోగా అనేది సంస్కృత పదం రోజు నుండి ఉద్భవించబడింది దీనికి అర్థం కలయిక వేద కాలం నుండి భారతదేశంలో ఎంతో మంది మహానుభావులు యోగులు సాధువులు శారీరక శ్రమ మరియు మానసిక వికాసానికి అనేక రకాల ఆసనాలను నిర్వహించడం జరుగుతుందని యోగా అనేది భారతీయ ప్రాచీనత సాంప్రదాయాల నుండి ఉద్భవించింది యోగా ద్వారా శారీరక వ్యాయామం మరియు మానసిక వికాసం లభిస్తుందని తద్వారా నిత్యజీవితంలో మంచి ఉత్సాహంతో మనిషి వర్ధిల్లుతాడని ఈ విధంగా భారతదేశ ఆధునిక ప్రపంచంలో వృత్తిరీత్యా వ్యక్తులు మానసిక ఒత్తిడి కి లోనవుతున్నారని అందువల్ల మనమందరం నిరంతరం నిత్యం యోగాను అనుసరించడం ద్వారా మానసిక ఉత్సాహాన్ని పొంది జీవితంలో ఉన్న స్థాయి చేరేందుకు ఉపయోగపడుతుందని ఈ విధంగా ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలానికి ఎంతోమంది మహానుభావుడు ద్వారా యోగ భారత దేశంలో ఉన్న ప్రజలకు వారసత్వంగా వస్తుందని దీన్ని అభివృద్ధి పరుచుకొని ముందుకు వెళ్లేందుకై నరేంద్ర మోడీ గారు ఇక్కడ సమితిలో 2014లో ప్రసంగాన్ని యోగా గురించి తీర్గకాలంగా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా దాదాపు 177 దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడానికి మద్దతును తెలపడం జరిగింది ఈ విధంగా నరేంద్ర మోడీ గారి దక్షతతో ప్రపంచవ్యాప్తంగా జూన్ 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవం అదేవిధంగా భారతదేశంలో నరేందర్ గారి పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్లో కోటమ్మ ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో సచివాలయాలు మరియు ప్రభుత్వ కార్యాల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించడానికి గత నెల నుండి అనేక రకాల కార్యక్రమాలను అవగాహన ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా రేపు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పుల్లలచెరువు మండలంలోని చాపలమడుగు శివాలయం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అదేవిధంగా పదకొండవ అంతర్జాతీయ యోగా డే సందర్భంగా విశాఖపట్నం కి నరేంద్ర మోడీ విచ్చేస్తున్నారు వారికి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వాగతం పలకడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కార్యదర్శి గుండారు ఈశ్వర్ మండలంలో పత్రికా ప్రకటనలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నయోగా కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భీంగల్ మండలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలి





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ భీంగల్ మండలం లోని 27 గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగు చర్యలు తీసుకోవాలని రోగాలు నివారణకు కృషి చేయాలనీ ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ అన్నారు. ఈ రోజు భీమ్ గల్ మండల పరిషత్ కార్యలయంలో పంచాయతీ కార్యదర్శులు, %ANM% లు, ఆశ కార్యకర్తలు, %ICDS, IKP% సిబ్బంది తో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డాక్టర్ అజయ్ పవర్ మాట్లాడుతూ వర్షాకాలం కాబట్టి ఆరోగ్యపరంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్లకు పలు సూచనలు ఇచ్చారు ఇంట్లో శుభ్రత పాటించాలని దోమలు రాకుండా తుక్కు కచరా ఎక్కడంటే అక్కడ ఇంట్లో పెట్టొద్దని మహిళలకు సూచించారు వ్యాధులు వచ్చినప్పుడు వైద్యులను సంప్రదించాలని ఈ కార్యక్రమం ద్వారా డాక్టర్ అజయ్ పవర్ చేపడం జరిగింది . ఆశ వర్కర్లు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి మందులు పంపిణీ చేయాలని డాక్టర్ అజయ్ పవర్ ఆశా వర్కర్లని చెప్పడం జరిగింది గ్రామం లో పరిశుభ్రత కు ప్రాధాన్యత ఇవ్వాలని, అంటి లార్వా స్ప్రే, ఫోగింగ్ చేయాలనీ, ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే నిర్వహించాలని కోరడం జరిగింది. డెంగీ జ్వరాలు రోగాలకు సంబంధించిన మందులు ఇంటింటికి ఇవ్వాలని డాక్టర్ గారు చెప్పడం జరిగింది , పరసరాల్లో నిలువ ఉన్న నీటి నీ ఎప్పటికి అప్పుడు తొలగించాలని, డెంగ్యూ జ్వరం పరీక్ష యంత్రం %ంబఎ ఎవత్తీవ% మరియు %ూఎజ% లలో అందుబాటులో ఉన్నాదని ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం అన్ని అన్ని రకాల సౌకర్యం కల్పిస్తుందని ఆయన మాటలు చెప్పులు వచ్చారు వినయోగించు కోవాలని కోరారు.. కార్యక్రమం లో శివ కృష్ణ,మెడికల్ ఆఫీసర్ అజయ్,%icds% సూపర్వైజర్ శారద, ఎంపీవో శివచరణ్, ఆరోగ్య సిబ్బంది, కార్యదర్శులు IKP Icds%సిబ్బంది పాల్గొన్నారు.

# దోమకొండ లో కంపు కొడుతున్న ప్రధాన మురికి కాలువలు..!

దోమల బెడిదతో దోమకొండ ప్రజలు..

మురికి కాల్వలు శుభ్రపరచకపోవడంతో విష జ్వరాల మధ్య అల్లాడుతున్న ప్రజలు..

దోమకొండలో దోమల భయం..

అపరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల బారిన గ్రామ ప్రజలు..

ఆస్పత్రులకు బారులు తీస్తున్న గ్రామస్తులు..

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన లోపం..

పట్టించుకోని అధికారులు, అల్లాడుతున్న గ్రామస్తులు..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ ఒక పాత తాలూకా కేంద్రం. కామారెడ్డి జిల్లాలోని అతి పెద్ద జనాభా, అధిక ఓటరు గల మేజర్ గ్రామపంచాయతీ లో అపరిశుభ్రంతో అల్లాడుతున్నారు. దోమకొండ బస్టాండు నుండి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం వరకు ప్రవహించే ప్రధాన మురికి కాలువ శుభ్రపరచడంలో పంచాయతీ అధికారి వీపులమయ్యారు. ప్రధాన మురికి కాలువలో చెత్తాచెదారం తో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు, పిచ్చి మొక్కలు పెరిగి మురికి నీరు వెళ్ళనివ్వకుండా మురికి నిల్వ ఉండడంతో ఆ కాలనీలో దుర్వాసన వెదజల్లుతూ కంపు కొడుతున్నాయి. దీంతో దోమలు వృద్ధి చెంది గ్రామంలో విజృంభిస్తున్నాయి. ఈ దోమలతో అధిక సంఖ్యలో విష జ్వరాల మధ్య ఆసుపత్రులకు బారులు తీస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని మురికి కాలువలు, ప్రధాన రోడ్లు, చెత్త లేని గ్రామాలుగా స్వచ్ఛత పాటించాలని గ్రామపంచాయతీలకు ఆదేశించిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. వర్షాలు కొడితే చాలు ఈ ప్రధాన కాలువలనుండే నీరు ఊరు నుండి బయటకు పంపుతుంది. గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పూర్తిస్థాయి చర్యలతో పాటు ప్రధాన మురికి కాలువలను శుభ్రం చేసే విధంగా గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. తాగునీరు కలుషితం కాకుండా పైపులైన్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని, ప్రతి వారంలోపు మురికి కాలువలను శుభ్రం చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోనే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. స్వచ్ఛత విషయంపై మండల, జిల్లా అధికారులు దృష్టి సారించాలని దోమకొండ గ్రామస్తులు కోరుతున్నారు.




# దోమకొండ గడికోట, గ్రామ అభివృద్ధి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శనివారం జరిగే ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా దోమకొండ కోట, గ్రామ అభివృద్ధి సంస్థ నందు జరిగే యోగా దినోత్సవం కు భారీ సంఖ్యలో హాజరుకావాలని ప్రతినిధులు బాబ్జి, నీతుల గణేష్ యాదవులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7:40 నిమిషాలకు యోగాసనాలు ప్రదర్శన, 8 గంటలకు ప్రస్తుతం మన జీవన శైలిలో జరుగుతున్న దానిపై యోగా ప్రాముఖ్యతతో కలిగే లాభాలపై యోగా గురువులు సందేశాలతో పాటు ప్రముఖుల వక్తలతో లాభాలపై సందేశాన్ని ఇవ్వనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. దోమకొండ ఆనంద్ భవన్ లో జరిగే యోగ ప్రదర్శనకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని పేర్కొన్నారు.

# గ్రామంలో చుక్క కనిపిస్తే చుక్కలే

**రాజంపేట మండలంలో మద్యం నిషేధంతో ఆదర్శ గ్రామాలు**

**గ్రామస్థుల సంచలన నిర్ణయం: మద్యం అమ్మకం, సేవనంపై**

**రూ.1 లక్ష జరిమానా, ఏడు చెప్పుదెబ్బలు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా!రాజంపేట మండలంలోని గుండారం, ఎల్లాపూర్ తండా, నడిమి తండా గ్రామాల ప్రజలు మద్యపాన నిషేధంతో ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచారు. "గ్రామంలో చుక్క కనిపిస్తే చుక్కలే" అనే నినాదంతో గ్రామస్థులు మద్యం అమ్మకాలు మరియు సేవనానికి వ్యతిరేకంగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంలో భాగంగా, ప్రతి కుటుంబం మద్యపాన నిషేధానికి అంగీకరిస్తూ గ్రామ పెద్దల సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసింది. మద్యం అమ్మకం లేదా సేవనం చేసిన వారిపై కఠిన శిక్షా విధానాన్ని అమలు చేయాలని తీర్మానించారు. ఒకవేళ ఎవరైనా మద్యం అమ్మితే రూ.1 లక్ష జరిమానాతో పాటు ఏడు చెప్పుదెబ్బలు విధిస్తామని గ్రామస్థులు నిర్ణయించారు. ఈ చర్యల వల్ల గ్రామాల్లో మద్యం వల్ల జరిగే గొడవలు, కుటుంబ కలహాలు, అప్పులు, నేరాలు తగ్గుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రగతిశీల నిర్ణయం స్థానిక సమాజంలో సానుకూల మార్పులను తీసుకొచ్చే అవకాశం ఉందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. "మద్యం వల్ల కుటుంబాలు నాశనమవుతున్నాయి. ఈ నిషేధంతో గ్రామంలో శాంతి, సమృద్ధి నెలకొంటాయని మేము విశ్వసిస్తున్నాము," అని గుండారం గ్రామానికి చెందిన ఒక సీనియర్ పౌరుడు తెలిపారు. ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, సమాజంలో మద్యపాన వ్యతిరేక ఉద్యమానికి బీజం వేస్తుందని నిపుణులు అంటున్నారు. ఈ చొరవకు స్థానిక అధికారులు కూడా మద్దతు తెలిపారు. గ్రామస్థాయిలో తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రాజంపేట మండలంలోని ఈ మూడు గ్రామాల నిర్ణయం మద్యపాన నిరోధంలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది. ఈ చర్యలు గ్రామీణ సమాజంలో సామాజిక, ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడంతో పాటు, ఇతర గ్రామాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆశిద్దాం.



# అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలు

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యయన కేంద్రం**

**ఆగస్టు 13వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ**

**ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,**

**బెల్లంపల్లిజూన్ జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హతలు కలిగిన విద్యార్థినీ విద్యార్థులు ఈనెల 13 నుంచి ఆగస్టు 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఏకాంబరం కోరారు.బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొన్నారు.బిఏ,బీకాం,బీఎస్సీ కోర్సులలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు.విద్యార్థులు వారికి నచ్చిన సబ్జెక్టులను ఎంచుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.




వీరు అర్హులు...

ఇంటర్మీడియట్ లేదా ఓపెన్ ఇంటర్ లేదా రెండేళ్ల ఐటిఐ లేదా పాలిటెక్నిక్ డిప్లమా చేసిన వారు కూడా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేయడానికి అర్హులని తెలిపారు.సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని సూచించారు.ప్రతి సంవత్సరం బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం నుంచి వందల మంది విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసుకుని పట్టాలు పొందుతున్నారని వెల్లడించారు.స్థానికంగా లభిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లను 9959269975,9640279766, 95022 62490 సంప్రదించాలని కోరారు...

# MEO ఉండరు, విద్యా రంగ సమస్యలు పట్టించుకోరు





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** బాల్కొండ మండల కేంద్రంలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం విద్యాశాఖ కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో కార్యాలయ డోర్ కి వినతిపత్రం అందజేసిన విద్యార్థి సంఘ నేతలు విద్య అధికారికి ఫోన్ ద్వారా సమాచారం అడిగిన ఫోను లేపకపోవడం పలు అనుమానాలకు తావు తీస్తుందని విద్య సంఘాలు ఆరోపణలు బాల్కొండ %ఎవశీ% మీద మండిపడుతున్నారు నిజాంబాద్ జిల్లా.బాల్కొండ మండల కేంద్రంలో విద్యార్థుల సమస్యలపై , ప్రైవేటు స్కూల్ యజమాన్యాలు చేస్తున్న ప్రభుత్వ నిబంధనల వ్యతిరేక కార్యకలాలపై విద్యార్థి సంఘం నేతలు ఫిర్యాదు చేయడానికి ఆఫీసుకి వెళ్లగా అక్కడ వర్కింగ్ టైం లోనే మధ్యానం 3 గంటలకు ఎంఈఓ ఆఫీస్ కి తాళం ఉండడం వలన వారికి ఇవ్వవలసిన వినతి పత్రాన్ని విద్యాశాఖ కార్యాలయానికి అందించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు %ఖాణూఖ% జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ కుమార్,,, విద్యార్థి సేన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ బాల్కొండ మండల కేంద్రంలో ప్రైవేట్ విద్య సంస్థలు సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలు అమ్ముతున్నారు అని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు ఉన్నాయి ఇలా అనేక అంశాల పైన మండల విద్యాశాఖ అధికారి ఆఫీస్ వెళ్తే లేరు, వారికి ఫోన్ చేస్తే వారు స్పందించడం లేదు అదే విధంగా వారి కార్యాలయ సిబ్బందినీ సంప్రదిస్తే మాట్లాడుకోండి, సెటిల్మెంట్, చేసుకోండి అంటున్నారు. మండల విద్యాశాఖ కార్యాలయానికి వెళ్తే 10 గంటల సమయంలోనే మధ్యానం, కార్యాలయానికి తాళం వేసి ఉండటం సిబ్బంది లేకపోవడం విద్దూరం ఆచార్యానికి గురిచేస్తుంది , విద్యార్థుల సమస్యలు ఎవరితో చెప్పుకోవాలి విద్యారంగ సమస్యలకు ఎవరికి తో చెప్పుకోవాలి అధికారులు ఏం చేస్తున్నారు, కావున ఎంఈఓ గారి పైన పూర్తి విచారణ జరగాలి ఎం ఈ ఓ కార్యాలయం సిబ్బంది పైన పూర్తి విచారణ జరగాలి అని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం. జిల్లా విద్యాశాఖ అధికారి గారు మరియు జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని మండలం కేంద్రం లో జరుగుతున్న పరిణామాల పైన విచారణ జరిపించాలని కోరుతున్నాం. కార్యక్రమంలో పిడిఎస్సి మరియు విద్యార్థి సేన నాయకులు పాల్గొన్నారు

# భీంగల్ ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం నిర్వహించిన ఉపాధ్యాయులు





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపాలిటీ భీంగల్ పట్టణంలోని శుక్రవారం బోయగల్లి పదమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్య రమేష్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి డి. స్వామి హాజరై అయ్యారు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో మంచి చదువు కోసం పంపాలని ఎంఈఓ డి సామి పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన చదువు మధ్యాహ్న భోజనం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా విద్యార్థుల కోసం కృషి చేస్తుందని ఆయన మాటలు చెప్పవచ్చారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య రమేష్ మాట్లాడుతూ.ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య అందిస్తున్నందున విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగపరచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఉచిత ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు మధ్యాహ్న భోజనం ప్రభుత్వం ద్వారా అందుతుందన్నారు ప్రతి గ్రామంలో. ఆ గ్రామస్తులు బాధ్యత తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించాలని ఉపాధ్యాయ రమేష్ చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, ఎం మహేష్ రాధిక, లింబాద్రి, వాసుదేవ్,ఏ ఏ పి సి చైర్మన్ కల్పన, పాఠశాల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పర్స అనంతరావు,శ్రేయోభిలాషులు పిట్ల బాపూరావు, పురస్తు లింబాద్రి, మెప్మా అధ్యక్షురాలు బద్రి జలజ, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



నాణ్యత కలిగిన వాటికి క్వింటా 12000 చొప్పున కొనుగోలు..





**చిలకలూరిపేట జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** యడ్లపాడు మండలం లోని వంకాయలపాడు, మైదవోలు పంచాయితీ పరిధిలో ఉన్న సుగంధ ద్రవ్యాల పార్కులో ఉన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాములో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్ లో రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని అలా నమోదైన వాటిని షెడ్యూల్ ప్రకారం వారి మొబైల్ కు సమాచారం అందిస్తామన్నారు. నాణ్యత కలిగిన వాటికి క్వింటా 12000, తక్కువ ఉన్న వాటికి క్వింటా 6000 చొప్పున చెల్లించటం జరుగుతుందన్నారు. ప్రతిరోజు 200 బేళ్ల మాత్రమే కొనుగోలు జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా నల్ల బర్లీ సాగు 8912.93 హెక్టార్లు సాగు అయిందని, దీనికి గాను దిగుబడి 94956.4 క్వింటాలు ఇంకా ఉందని తెలిపారు.భవిష్యత్తులో పొగాకు సాగు చేయవద్దని,పంట విరామం ప్రకటించాలని,దీనిపై వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులు రైతులకు అవగాహన కలుగ చేయాలని, గత సంవత్సరం పంట కొనుగోలు బాగున్నా ప్రస్తుత సంవత్సరం సాగు పెరిగిందని,దానితోడు దిగుబడులు అధికంగా రావటం కొనుగోలు మందగించడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులు గమనించిన ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు వెసులు బాటు కల్పించిందని, జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు పేర్కొన్నారు.అనంతరం రైతులతో కలసి పొగాకు పరిశీలన నిర్వహించి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి మురళీ, మార్క్ఫెడ్ ఉమ్మడి గుంటూరు జిల్లా మేనేజర్ టి.నరసింహారెడ్డి, కృష్ణాజిల్లా మేనేజర్ మురళీ కిషోర్, డిసిఎంఎస్ బిజినెస్ విభాగ మేనేజర్ హరి గోపాల్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాముల మేనేజర్ బి.సురేష్ ఆర్డీవో మధులత,ఐటిసి మేనేజర్ కందుల బాలాజీ,హెచ్ఎర్ మేనేజర్ చెరుకూరి నాగేశ్వరరావు, డిఎం మార్క్ ఫెడ్ బి.మురళీ కిషోర్,ఏడిఏ మస్తానమ్మ, హరి ప్రసాద్,ఎంపీడీవో హేమలత దేవి,తాసిల్దార్ విజయశ్రీ, నియోజకవర్గ టీడీపి,బీజెపి,జనసేన నాయకులు, రైతు సంఘాల నాయకులు,రైతులు,స్థానిక అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**యర్రగొండపాలెం జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండల పరిధిలోని యర్రగొండపాలెం, మిల్లంపల్లి, కొలుకుల 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ల పిడర్ పరిధిలో మరమ్మత్తులు, విద్యుత్ లైన్ లకు అడ్డంగా ఉన్న చెట్లు తొలగింపు పనులు చేపడుతున్నందున శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ తలపాటి అల్లూరయ్య తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మిల్లంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోగల మిల్లంపల్లి, మెట్టబోడు, మురారిపల్లి, పంది వానిపల్లి,యర్రగొండపాలెం టౌన్ మరియు యర్రగొండపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని యర్రగొండపాలెం, బోయలపల్లి, నరసాయపాలెం, చెర్లో తండా, పందివానిపల్లి గ్రామాలతో పాటు కొలుకుల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కొలుకుల 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ల ఫీడర్ పరిధిలో, వీరభద్రాపురం, గంజివారిపల్లి, వెంకటాద్రిపాలెం గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుంది. కావున ఆయా గ్రామాల ప్రజలు, రైతులు విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అంతరాయాన్ని గమనించి తగిన ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖ అధికారులతో సహకరించాలని ఆయన కోరారు.

## బెల్లంపల్లి టీడిపి కార్యాలయంలో
# బుచ్చిలింగం వర్ధంతి వేడుకలు






**బెల్లంపల్లి జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయంలో శుక్రవారం స్వర్గీయ గుల్ల పెల్లి బుచ్చిలింగం 6వ వర్ధంతిని పురస్కరించుకొని టిడిపి పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనిరామ్ సింగ్ మాట్లాడుతూ...బుచ్చిలింగం బడుగు బలహీన వర్గాల కోసం హరీష్నలు కృషి చేసిన గొప్ప నాయకుడు,అలాగే పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ని ఒప్పించి 1987లో బెల్లంపల్లి కాగజ్ నగర్ మున్సిపాలిటీలుగా ఏర్పడడానికి బుచ్చిలింగం కృషి ఎంతో ఉందని,టిడిపి పార్టీ స్థాపించిన తర్వాత ప్రజల యొక్క సంక్షేమం గురించి ఎన్నో పథకాలను అలాగే బీసీలకు 33 శాతం రిజర్వేషన్ డ్వాక్రా గ్రూపు మహిళలకు వడ్డీ లేని రుణాలు సింగరేణిలో 35 వేల నుంచి 40 వేల మంది వరకు నిరుద్యోగులకు పరుగుపందెం ద్వారా ఉద్యోగాలు ఇప్పించడంలో ప్రముఖ పాత్ర పోషించినా గొప్ప నాయకుడు బుచ్చిలింగం అని అన్నారు.ఈ కార్యక్రమంలో టి.మణి రామ్ సింగ్ పట్టణ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి,ఉపాధ్యక్షుడు బుల్లు మల్లయ్య,ప్రధాన కార్యదర్శి ఓ.జీవరత్నం,తాండూరు మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, సిహెచ్ రమేష్,గంగాధర్ గౌడ్,పుల్లూరి పోశం,గంగాధర్ గౌడ్,ఎండి.హసన్,ఎండి. అస్గర్ బాషా,ఏం.గోపాల్,బి. సత్యనారాయణ,ఎం. రాజయ్య,కె. వెంకటేష్,గైని తిరుపతి,వెంకటేశ్వర గౌడ్, భూకాల శంకర్,ఎస్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు...

# బిబిపేటలో రేపు యోగా దినోత్సవం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రేపు ఉదయం 6:30 గంటలకు బీబీపేట టి ఎస్ ఎన్ ఆర్ బాలుర పాఠశాలలో యోగా గురువు బండి రాములు, పంపరి శివరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు శుక్రవారం తెలిపారు. గత ఐదు సంవత్సరముల నుండి క్రమం తప్పకుండా మిత్రులు కీర్తిశేషులు మన్నే నర్సింలు ప్రేరణచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా సాధకులు , యోగా ప్రేమికులు, అభిమానులు అందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలు విజయవంతం చేయగలరని యోగ సమితి సభ్యులు బాసెట్టి నాగేశ్వర్ తెలిపారు , రోజు ఉదయం పాఠశాలకు వచ్చి యోగ అభ్యసించి, ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# సర్వేనెంబర్ 202/3 లో నిర్మాణాలు ఆపండి



**-ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చిన మైలారం బాలు..**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్ లోని సర్వేనెంబర్ 202/3 లో బోరిగల ప్రశాంత్ కు చెందిన 5 గుంటల భూమి ప్రస్తుతం అది కోర్టులో ఓస్ 192/2024 ఉందని తీగల నర్సారెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారి అసైన్మెంట్ భూముల్లో ఇండ్ల నిర్మాణం చేస్తున్నాడని వెంటనే నిర్మాణ పనులను ఆపాలని, అసైన్మెంట్ భూమిలో పట్టాదారుల పేర్లు గల బోర్డును ఏర్పాటు చేసి శుక్రవారం ఆర్డిఓ రాజా గౌడ్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు. ఆర్డిఓ వెంటనే మున్సిపల్, రెవెన్యూ అధికారులకు 202/3 సర్వేనెంబర్ భూమి విషయం తేల్చాలని ఆదేశించినట్లు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇన్చార్జ్ మైలారం బాలు, బొరిగేల ప్రశాంత్, శేఖర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో
# ఘనంగా ఇంటర్నేషనల్ యోగ డే





**రంగారెడ్డి జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలన్నారు, జూన్ 21న ఉదయం 6 గంటల నుండి 7 గంటల 30 నిమిషాల వరకు ఇంటర్నేషనల్ యోగ డే గుల్మోర్ పార్క్ లో జరుగుతుందని కాబట్టి చుట్టుపక్కల ఉన్న ప్రాంత ప్రజలు నేతాజీ నగర్ గుల్మోర్ పార్క్ ప్రజలు ఆదర్శనగర్ ప్రజలు బాపూనగర్ ప్రజలు శేరిలింగంపల్లిలో ఉన్న వివిధ ప్రాంతాల ప్రజలందరూ , తప్పనిసరి పతాంజలి ఉచిత యోగ ఇంటర్నేషనల్ డే కార్యక్రమంలో పాల్గొని యోగా గురువులు చెప్పే ప్రతి విషయాన్ని విని మనము ఆచరించాలని మన ఆరోగ్యాలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు, భేరి రామచందర్ యాదవ్ కార్యక్రమంలో యోగా గురువులు నూనె సురేందర్ గురూజీ,గారెల వెంకటేష్ గురూజీ బిల్డర్ వెంకటేశ్వర్లు, సినిమా ప్రొడ్యూసర్ రాజేంద్రప్రసాద్, సాయినాథ్, నాగరాజు, బాలకృష్ణ రెడ్డి, కిమ్ చంద్ హరి ఓం, తివారి జి, గాయత్రి, విజయ, ఉదయ్ కుమారి, రమాదేవి, రాధ, పద్మ, రాధా రాణి రెడ్డి, మమత, అమృత, సాయి ప్రియ, గోపి, యువత ప్రసాద్, గణేష్, యోగా శిక్షకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు,

# ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పటిష్టం కావాలి

**కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి..**







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో క్రింది స్థాయి నుండి మరింత పటిష్టం చేసి 100% ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం భిక్కనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ బోధన అందిస్తే మరింతమంది పేద ధనిక అనే తేడా లేకుండా స్వచ్ఛందంగా పాఠశాలలో చేరుతారని అన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వ అందించే అన్ని ప్రోత్సాహకాలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్యాబోధన అందించే విధంగా చర్యలు చేపట్టాలని వారికి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైతం అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వాలు పనిచేస్తాయని అన్నారు. వీధుల నిర్వహణ లోపం లేకుండా బోధన తరహా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ బిక్కనూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం

మండల అధ్యక్షుడు ఉప్పరీ రమేష్ మండల నూతన బీజేపీ కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది.



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** మండల ఉపాధ్యాయులుగా నరేందర్ రెడ్డి, ముదాం శ్రీనివాస్, వి.సాయిరెడ్డి, అరిగే నర్సింలు, రామచంద్రం, ఏనుగు శ్యాం రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు గా అత్తిలి తిరుమలేశ్, పొన్నాల రంజిత్, కార్యదర్శులుగా స్వామి, బల్ల బాల్ లింగం, బోయిని హరిద్ర, రవీందర్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులుగా భాస్కర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులుగా శ్వేత, కిసాన్ మోర్చా జైపాల్ రెడ్డి లకు బాధ్యతలు ఇస్తున్నట్టు తెలియజేయటం జరిగింది. పార్టీ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ,పార్టీని మండలంలోని ప్రతి గ్రామంలో విస్తరించాలని విజ్ఞప్తి చేయటం జరిగింది.

# చెయ్యురు లో వి కసిత్ అమృత కల సంకల్ప సభ



**కాట్రానికోన జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోనజి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అందరికీ అభివృద్ధి పలాలు అందాలన్న సంకల్పంతో 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మోడీ గారి పాలన సందర్భంగా ఏర్పాటుచేసిన వికసిత్ భారత్ కార్యక్రమంలో , కాట్రేను కొన మండలం చెయ్యురు గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన సమావేశానికి మండల బిజెపి అధ్యక్షులు మట్టా శివకుమార్ అధ్యక్షతన జరిగినది ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు బాబీ మాస్టర్ విచ్చేసి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సార్థకం చేసుకోవాలని అభివృద్ధి ఫలాలు అందరూ అందుకోవాలని సభాముఖంగా తెలియజేయడం జరిగింది... ఈ కార్యక్రమ నియోజవర్గ కన్వీనర్ గొల కోటి వెంకటరెడ్డి, జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ మరియు భారతీయ జనతా పార్టీసీనియర్ నాయకులు మట్ట సూరిబాబు సెక్రటరీ కొడమంచిలి సురేష్ నంద్యాల చంటి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలకమర్తి కస్తూరి రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి ఆకుమర్తి బేబీ రాణి మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# దళారులకు పొగాకు అమ్మి మోసపోవద్దు

అన్నదాతల వద్దకు దళారులు వస్తే ఊరుకోవద్దు

ప్రభుత్వం నిర్దేశించిన పొగాకు కేంద్రాల్లో నే రైతులు పొగాకు అమ్ముకోండి

మీడియా సమావేశంలో పొగాకు రైతులు ను కోరిన చిలకలూరిపేట ఎమ్మార్వో



**చిలకలూరిపేట జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** బర్లీ పొగాకు రైతులు తమవద్ద ఉన్న పొగాకు మధ్యవర్తుల కు అమ్ముకోవొద్దని, ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్థానిక తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు.పొగాకు కొనుగోలు కేంద్రాన్ని యడ్లపాడు మండలం మైదవోలు పరిధిలోని స్పైసెస్ పార్కులో శుక్రవారం కలెక్టర్ అరుణ్ బాబు ప్రారంభించారన్నారు.కొన్ని నియమాలు పాటించి రైతులు స్వేచ్ఛగా తమ పొగాకు అమ్ముకోవొచ్చని తహసిల్దార్ వివరించారు.ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట వ్యవసాయ అధికారిని సరిత తదితరులు వున్నారు.

# శానిపల్లంక వద్ద రైల్వే లైన్ ను పరిశీలించిన ఎంపీ హరీష్ బాలయోగి





**జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** పి గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం శానిపల్లంక వద్ద కోనసీమ రైల్వే లైన్ కోసం జరిగిన పనులను అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తో కలిసి పరిశీలించారు.రైల్వే లైన్ లో భూములు ఉన్న రైతులతో సమావేశమయ్యారు. బాధిత రైతులకు న్యాయం చేసి రైల్వే లైన్ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.రైల్వే లైన్ కోసం కోనసీమలో ఉన్న నదులలో దాదాపుగా పిల్లర్స్ పనులు పూర్తయ్యే దశలో ఉన్నాయని తెలిపారు.వీటిపై నిర్మించే సూపర్ స్ట్రక్షర్ నిర్మాణానికి రైల్వే శాఖ టెండర్ పిలిచిందని కాంట్రాక్టు అవార్డు కూడా ఖరారు అయ్యిందని చెప్పారు. ఈ పనులు చేసేందుకు ఉన్న అడ్డంకులు తొలగించేందుకు దృష్టి సారించామని హరీష్ వివరించారు.భూ సేకరణకు ఉన్న అడ్డంకులను ప్రక్రియ కూడా పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అమలాపురంలోని ఎంపీ నివాసం వద్ద సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులతో హరీష్ సమావేశం నిర్వహించారు.రైల్వే పనులు పూర్తి చేయడానికి రెవెన్యూ అధికారుల పూర్తి సహకారం చేస్తారని అలాగే నా వైపు నుండి కూడా పూర్తి సహకారం ఉంటుందని రైల్వే శాఖ అధికారులకు ఎంపీ హరీష్ బాలయోగి వివరించారు. ఈ సమావేశంలో సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ఎ బద్దయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి అర్జున్ రావు,

# ప్రత్తిపాటి ఆదేశాలతో పరిష్కారమైన సుభాని నగర్ మంచినీటి సమస్య



**చిలకలూరిపేట జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని సుభాని నగర్ 28వ వార్డులో గత కొన్ని నెలలుగా నెలకొన్న మంచినీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఈ సమస్యపై వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావుకు విన్నవించారు.వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందిని తీవ్రంగా పరిగణించిన ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, వెంటనే మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సుభాని నగర్‌లోని మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారి డి. ఈ. అబ్దుల్ రహీం స్వయంగా రంగంలోకి దిగారు. గత నాలుగు రోజులుగా ఆయన సుభాని నగర్‌లోని మంచి నీటి సరఫరా ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ పరిశీలన అనంతరం, మంచినీటి సమస్యను విజయవంతంగా పరిష్కరించారు.ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడంలో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారి డి. ఈ రహీంతో పాటు మున్సిపల్ అధికారులు, 28వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. మంచినీటి సమస్య పరిష్కారంతో సుభాని నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తల్లికి వందనం"పథకం లో..భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

యర్రగొండపాలెం మండల తహసీల్దార్ డి మంజునాథరెడ్డి



**యర్రగొండపాలెం జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకంలో ప్రస్తుతం కొన్ని భూసంబంధిత సమస్యలు తలెత్తినట్లు యర్రగొండపాలెం మండల తహసీల్దార్ డి మంజునాథరెడ్డి వెల్లడించారు. గురువారం ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం మండలంలో రీసర్వే పూర్తయిన రెవెన్యూ గ్రామాలలో జాయింట్ ల్యాండ్ పొజిషన్ మ్యాప్ (ఎల్ పి ఎం) కలిగిన లబ్ధిదారుల భూములకు సంబంధించి విస్తీర్ణంలు అధికంగా నమోదు కావడం వల్ల పథక ప్రయోజనాల పంపిణీలో అనర్హులుగా చూపినట్లు గుర్తించామన్నారు.జాయింట్ ఎల్ పి ఎం కలిగిన రైతులు తమ పేరునున్న భూమిని తప్పనిసరిగా సింగిల్ ఎల్ పి ఎం గా మార్చించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. దీని వల్ల భూమి వివరాలు ఖచ్చితంగా నమోదవుతాయని తెలిపారు. తద్వారా "తల్లికి వందనం" పథకంలో న్యాయమైన విధంగా లబ్ధి అందించగలమని పేర్కొన్నారు.ఈ సబ్డివిజన్ ప్రక్రియను పూర్తి చేసుకోవడానికి గరిష్ఠ గడువుగా ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం ఇవ్వబడినట్లు తెలిపారు. ఈ గడువు లోపు సబ్డివిజన్ చేయించుకోని రైతులు, లబ్ధిదారులు తమ నిధులు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడే అవకాశముందని హెచ్చరించారు.ఇప్పటికే గ్రామాల వారీగా గ్రామ రెవెన్యూ అధికారులు బాధిత రైతులకు సమాచారం అందజేస్తున్నారని చెప్పారు. సంబంధిత పట్టాదారులు తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించి సబ్డివిజన్ ప్రక్రియను పూర్తిచేసుకోవాలని సూచించారు.భూమి వివరాల్లో ఖచ్చితత ఉండకపోతే ప్రభుత్వ పథకాలు అందించడంలో జాప్యం జరుగుతుందన్నారు. అందుకే ప్రతి రైతు బాధ్యతగా వ్యవహరించి జూన్ 30 లోపు భూమిని సబ్డివిజన్ చేయించు కోవాలని ఆయన తెలిపారు.ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం పథకం అమలులో స్పష్టత ఏర్పడి, అసలైన లబ్ధిదారులకు న్యాయంగా ప్రయోజనాలు అందించగలమని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఈ పథకం నిబంధనల ప్రకారం ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా లబ్ధిదారులకు నిధులు అందించేందుకు ఇది కీలకంగా నిలుస్తుందని వివరించారు.

# సర్వసభ్య సమావేశంలో అధికారులపై సభ్యులు ధ్వజం



చట్టపకారమే పనులు నిర్వహిస్తానన్న ఎంపీడీఓ



**వేపాడ జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** చేసిన పనులకు బిల్లుల చెల్లించకుండా జాప్యం చేయడంపై సర్వ సభ్య సమావేశంలో మండల అధికారులుపై సభ్యులు ధ్వజమెత్తారు.మండలంలోని శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు కలుగజేసుకొని పనులు చేసి మూడు నెలలు గడుస్తున్నా నేటికీ బిల్లులు చెల్లించకపోవడంపై ఆంతర్యం ఏమిటి అని ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ సమాధానం చెప్పాలని సభ్యులు ధ్వజమెత్తారు. అలాగే సోంపురం ఎంపీటీసీ కలుగజేసుకొని బోరు బావులు తవ్వించడం జరిగిందని అందుకు సంబంధించి ఎస్టిమేషన్ వేయడం జరిగిందని అయినా బిల్లులు ఎందుకు చిల్లంచి లేదని నిలదీశారు. ఆర్డబ్ల్యూఎస్ జె. ఈ దేవి మాట్లాడుతూ ఇప్పటివరకు తీయించిన బోరుబావులకి లైన్ ఎస్టిమేషన్ వేయడం జరిగిందని తదుపరి బిల్లులు చెల్లించేది మండల పరిషత్ అధికారులని చెప్పగా ఎంపీడీఓ సిహెచ్. సూర్యనారాయణ కలుగజేసుకొని ఏ పనులకు అయినా చటప్రకారమే బిల్లులు చెల్లించడం జరుగుతుందని, ఎస్టిమేషన్ కాపీలు పరిశీలించి బిల్లు చెల్లిస్తామన్నారు. అలాగే సోంపురం ఆనందపురం రహదారి అధ్వానంగా ఉండడంతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నామని ముఖ్యంగా వేపాడ వల్లంపూడి గ్రామాల మధ్య మరి అద్వానంగా తయారైనందని వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని అడుగుగా ఆర్ అండ్ బి జేఈ స్వామి మాట్లాడుతూ త్వరలో రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయ సభల్ సిబ్బంది మాట్లాడుతూ గిరిజనులకు సంబంధించి వారి భూములను అభివృద్ధిపరిచేందుకు సభల సంస్థ ద్వారా నిధులు కేటాయిస్తామన్నారు. అలాగే మైదాన ప్రాంతంలో కూడా రైతులకు భూములను బీడు భూములుగా ఉంటే వాటిని అభివృద్ధిలోకి తెచ్చి పంట భూములుగా మార్చడం జరుగుతుందన్నారు. అలాగే ఆయా శాఖల ద్వారా నిర్వహించే పనుల గురించి సమావేశంలో చెప్పారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ వేచలపు వెంకట చినరామనాయుడు,ఆయా గ్రామాల సర్పంచులు నిరుజోగి వెంకటరావు, మురిపిండి గంగరాజు,బోజంకి రామనాయుడు, వి వి. శర్మ,గోంప వేమన రాము,బీల రాజేశ్వరి,సుంకరి రమణమ్మ, ఎంపీటీసీలు గొంప తులసి, తొండవరపు వెంకటరమణ, ఆకుల సత్యనారాయణ, రాయవరపు రాజీవ్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో నెలలో ఒక్కరోజు కూడా సమయపాలన పాటించని ఊపిరి తిత్తుల వైద్యుడు పృద్వి,ఫిర్యాదులు చేసినా నిద్రమత్తులో ఆరోగ్యశాఖ,ప్రాంతీయ పరిపాలన అధికారులు





**యానాం జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** యానాం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి శుక్రవారం ఉదయం 8 గంటలకు విధులకు హాజరు కావలసిన పల్మనాలజీ (ఊపిరితిత్తులు మరియు శ్వాసకోశ) వ్యవస్థకు సంబంధించిన వైద్యుడు పృద్వి ఉదయం 9:10 ని: అవుతున్నా విధులకు రాకపోవడం పై రోగులు-ప్రజలు ఆరోగ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్పలాష్ కుమార్ సంధ్యాల్ ను వివరణ అడగగా వైద్యుడు పృద్వి కాకినాడ నుండి రావాలి మరియు లేటుగా వస్తారు మీరు వేచి-ఉండండని చెప్పగా,,మీరు ఏదైతే చెబుతున్నారో అది రాతపూర్వకంగా మాకు రాసిఇవ్వండి మేము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అడగగా నీళ్లునమిలిన పలాష్ కుమార్ సంధ్యాల్...వైద్యుడు పృద్వి కాకినాడ నుండి వస్తే మాకెందుకు ప్రభుత్వము నిర్ణయించిన సమయపాలన ఉదయం 8 గంటలకు రావాలి,,మేము ఓ.పి రాయించుకుని సుమారు గంటసేపు అయ్యింది వైద్యుడు పృద్వి కోసం వేచియున్నాము, పృద్వి సమయపాలన పాటించటలేదని మేము ఫిర్యాదుచేస్తే వాళ్లపై చర్యలు తీసుకోవాలి అని చెప్పగా,నాకు సంబంధం లేదు డిప్యూటీ డైరెక్టర్ రవిశంకర్ కు ఫిర్యాదు చేసుకోండని చెప్పిన అసిస్టెంట్ డైరెక్టర్ సంధ్యాల్... సంధ్యాల్ వైద్యుడు పృద్వికి ఫోన్ చేసి మీరుఎప్పుడు యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి విధులలోకి వస్తారని అడగగా నేను నేడు శుక్రవారం రావడం- లేదని ఉదయం 9-15 నిమిషాలకు చెప్పాడని ప్రజలు-రోగులకు చెప్పిన సంధ్యాల్.. వైద్యుడు పృద్వి ప్రభుత్వం నిర్ణయించిన సమయపాలన ఉదయం 8 గంటలకు రావాలి,,ఒకవేళ విధులకు హాజరు కాకపోతే ముందుగానే సంబంధిత ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి.. ఓ.పి రాయించుకోవడానికి వచ్చిన రోగులకు వైద్యుడు పృద్వి ఈరోజు సెలవు అని రోగి-పేరును రిజిస్ట్రేషన్ చేస్తున్న డిపార్ట్మెంట్ వారు చెప్పాలి,, వైద్యుడు వస్తాడని దృష్టిలో ఉంచుకొని సిబ్బంది ఓ.పి రాయడం, రోగులు గంటల కొలది వేచిఉంచడం ఏమిటని ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ మరియు డిప్యూటీ డైరెక్టర్ల పై ఆవేదన వ్యక్తం చేసిన రోగులు-ప్రజలు. వైద్యులు/డిప్యూటీ/అసిస్టెంట్ డైరెక్టర్లకు లక్షల్లో జీతాలు... కానీ వారు జీతాలు తీసుకుంటూ సమయపాలన పాటించరు ఎందుకని? అడిగే వారు లేరు ప్రజలకు వైద్యము చేయరు,రోగుల-ప్రజల సమస్యలపై స్పందించరు. ప్రతిరోజు కొంతమంది వైద్యులు సమయపాలన పాటించకుండా ఇష్టాను రాజ్యంగా వచ్చి వెళుతున్నారని సంబంధిత ఆరోగ్యశాఖ అధికారులకు ప్రజలు- రోగులు ఫిర్యాదు చేసినా ఆసుపత్రి సిబ్బంది స్పందించక పోవడంపై,యానాం ప్రాంతీయ పరిపాలన అధికారికి ప్రజలు-రోగులు ఫిర్యాదులు చేస్తే,నేను తప్పకుండా చర్యలు తీసుకుంటానని ప్రాంతీయ పరిపాలన అధికారి మునుస్వామి యానం వచ్చినప్పటినుండి ఇదే మాట చెబుతున్నాడని

**వాపోతున్న ప్రజలు...**

ప్రాంతీయ పరిపాలన అధికారి యానం నియోజవర్గంలో ఉన్నడా? నిద్రపోతున్నాడా? అని ప్రజలు-రోగులు ప్రశ్నిస్తున్నారు.. యానాం నియోజకవర్గంలో ఎన్నడు చూడలేని వింతపరిపాలన ప్రాంతీయ పరిపాలన అధికారి మునుస్వామి సాగిస్తున్నాడని వాపోతున్న ప్రజలు... ఇకనైనా ప్రాంతీయ పరిపాలనాధికారి సమయపాలన పాటించకుండా ఇష్టానురాజ్యంగా వచ్చి వెళుతున్న ఉద్యోగులు/ వైద్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మరియు ప్రజలు ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేస్తే తక్షణమే ప్రాంతీయ పరిపాల అధికారి మునిస్వామి స్పందించాలని ప్రజలు-రోగులు కోరారు...

# జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా 5000 వేదికల వద్ద యోగాంధ్ర కార్యక్రమాలు – ఏకకాలంలో పాల్గొననున్న రెండు లక్షల మంది.

10,000 మందితో కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్స్ లో భారీ యోగా సమ్మేళనం

అమరావతి స్తూపం వద్ద 2,000 మందితో సామూహిక యోగా

జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



**పల్నాడు జిల్లా జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** నరసరావుపేట లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు. జిల్లాలోని మొత్తం 5,000 వేదికల వద్ద ఏకకాలంలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. యోగాంధ్ర యాప్ ద్వారా దాదాపు 10 లక్షల మంది ఔత్సాహికులు నమోదు చేసుకున్నారని తెలిపారు. వీరిలో 2 లక్షల మంది వరకూ రేపు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, హాస్టళ్లు, గ్రామ %ిశ% వార్డు సచివాలయాల వద్ద నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.జిల్లా స్థాయిలో కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్స్ నందు కనీసం 10,000 మందితో జిల్లా స్థాయి యోగా సమ్మేళనం నిర్వహించనున్నామన్నారు. అదే విధంగా ఆర్కియాలజికల్ సర్వే శాఖ ఆధ్వర్యంలో అమరావతి బౌద్ధ స్తూపం వద్ద 2,000 మందితో ప్రత్యేక యోగా కార్యక్రమం జరుగుతుందని వివరించారు.శుక్రవారం ఉదయం స్థానిక ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలునందు యోగాంధ్ర, బ్లాక్ బర్లీ కొనుగోలు అంశాలపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమాన్ని మే 21 నుండి నెలరోజులుగా విజయవం తంగానిర్వహిస్తున్నామన్నారు. నరసరావు పేట పట్టణంలోని సత్తెనపల్లి బైపాస్ రోడ్డుకు ప్రత్యేకంగా 'యోగా స్ట్రీట్'గా నామకరణం చేసి వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రతిరోజూ యోగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమం అనంతరం సైతం ప్రజలు యోగాను వదిలిపెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యంగా ఉండటం ఆర్థికంగా సైతం ప్రయోజనకరమని, నిత్యం వార్తలతో బిజీగా ఉండే పాత్రికేయులు సైతం యోగా అలవాటు చేసుకోవాలని సూచించారు. యడ్లపాడులో బ్లాక్ బర్లీ కొనుగోలు కేంద్రం ప్రారంభం బ్లాక్ బర్లీ పొగాకు రైతులు గిట్టుబాటు ధర విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, మద్దతు ధరతో పంట కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం రెట్టింపు విస్తీర్ణంలో బ్లాక్ బర్లీ సాగు జరగడంతో మంచి దిగుబడి వచ్చినప్పటికీ ఆశించిన ధర అందడం లేదన్నారు. ప్రైవేటు వ్యాపారస్తుల ద్వారా గిట్టుబాటు ధరతో కొనుగోలు చేసేందుకు ఇదివరకే చర్యలు చేపట్టామన్నారు. తాజాగా ఎడ్లపాడు మార్క్‌ఫెడ్ కేంద్రంలో కొత్తగా పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని వివరించారు. ప్రభుత్వానికి బ్లాక్ బర్లీ పొగాకు అమ్మదలిచిన రైతులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా ఇప్పటికే 1600 మంది రైతుల రిజిస్ట్రేషన్ పూర్తయిందని, రైతులు పొగాకు గ్రేడింగ్ చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.

**జిల్లాలో ఈ ఏడాది బ్లాక్ బర్లీ క్రాప్ హాలిడే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయండి**

ధరలు పతనమవుతున్న దృష్ట్యా జిల్లాలో ఈ సంవత్సరం బ్లాక్ బర్లీ పొగాకు పంటకు క్రాప్ హాలిడే ప్రకటించాలని రైతులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఆదాయం లేని పంటల సాగుకు రైతులు దూరంగా ఉండాలన్నారు.బ్లాక్ బర్లీ క్రాప్ హాలిడే గురించి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ పంటలు వేసేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మిర్చి, పత్తి వంటి పంటలకు సైతం ప్రత్యామ్నాయాలు వెతకాల్సిన తరుణం వచ్చిందన్నారు. గత సంవత్సరం మొక్కజొన్న రైతులకు మంచి దిగుబడి, ఆదాయం వచ్చిన సంగతి గుర్తు చేశారు.జిల్లాలో రైతుల ఆత్మహత్యలు నివారించేందుకు ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ సిబ్బందికి రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో మురళి, జిల్లా వ్యవసాయ అధికారి మురళి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్‌ను లేకుండా చేయాలని కూటమి కుట్ర

**దీనిలో భాగంగానే బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యలు**

**చిలకలూరిపేట క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి విడదల రజిని**

**చిలకలూరిపేట జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** మాజీ సీఎం, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌ను లేకుండా చేయాలనే కుట్రకు కూటమి ప్రభుత్వం తెగబడుతోందని మాజీ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. చిలకలూరిపేట క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రోజురోజుకూ వైయస్ జగన్‌కు పెరుగుతున్న ఆదరణ, కూటమి పాలనపై ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహంను చూసి భయంతో రాజకీయంగా ఆయన ఉనికినే లేకుండా చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే టీడీపీ సీనియర్ నాయకుడు బుచ్చయ్యచౌదరి ఎటువంటి దారుణమైన వ్యాఖ్యలు చేశాడో మొత్తం రాష్ట్ర ప్రజలంతా చూశారని అన్నారు. ఈ వ్యాఖ్యలను వైయస్ఆర్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ఇంకా ఆమె ఎమన్నారంటే... ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు ఏకంగా మాజీ సీఎం వైయస్ జగన్‌ను భూస్థాపితం చేస్తానంటూ మాట్లాడారు. ఆయన పార్టీలోని మరో టీడీపీ సీనియర్ నేత బుచ్చయ్యచౌదరి విచక్షణ మరిచి వైయస్ జగన్‌కు హాని కలిగిస్తామనే రీతిలో దారుణమైన వ్యాఖ్యలు చేశారు. ఇవ్వన్నీ చూస్తుంటే టీడీపీ తెర వెనుక ఏదో కుట్ర చేస్తోందనే అనుమానాలు కలుగుతున్నాయి.

**ప్రజాధరణకు పల్నాడు పర్యటనే సాక్ష్యం**

పల్నాడు జిల్లాలో వైయస్ జగన్ పర్యటనను కూటమి ప్రభుత్వం అడ్డుకునేందుకు ఎంత ప్రయత్నించినా ప్రజలు మాత్రం ఆయనను అక్కున చేర్చుకున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత కూటమి ప్రభుత్వం వైయస్ఆర్‌సీపీకి చెందిన నాయకుడు నాగమల్లేశ్వరరావును పోలీసుల ద్వారా తీవ్రంగా వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు వైయస్ జగన్ వస్తున్న నేపథ్యంలో మొత్తం పోలీస్ యంత్రాంగాన్ని మోహరించి, ఆయన పర్యాటనను విఫలం చేయాలనే కుట్రతో కూటమి ప్రభుత్వం వ్యవహరించింది. ఈ పర్యటనకు వాహనాలను అందించకూడదని ట్రావెల్ ఏజెన్సీలను బెదిరించారు, పెట్రోల్ బంక్‌లు, హోటళ్ళను బలవంతంగా మూసివేయించారు. అయినా కూడా ప్రజలు పెద్ద ఎత్తున వైయస్ జగన్‌ను చూసేందుకు తరలివచ్చారు. వైయస్ జగన్‌కు అడుగుడుగునా స్వాగతం పలుకుతూ రోడ్లపై పోటెత్తారు. వైయస్ జగన్ అంటేనే దేశంలోనే అత్యంత ప్రజాధరణ పొందిన నాయకుడు. ఈ కూటమి ప్రభుత్వ మోసాన్ని గుర్తించామంటూ వైయస్ జగన్‌కు ప్రజలు తమ మద్దతును ప్రకటించారు.

**చనిపోయిన వారిపైనా రాజకీయమా?**

వైయస్ జగన్ పర్యటనలో దురదృష్టవశాత్తు ఇరువురు చనిపోతే, దానిని కూడా వివాదంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం శతవిధాలుగా ప్రయత్నించింది. వైయస్ జగన్ కాన్వాయి వాహనం తగిలి సింగయ్య అనే వ్యక్తి చనిపోయారంటూ ఒక తప్పుడు ప్రచారం చేశారు. అలాగే సత్తెనపల్లిలో ఒక యువకుడు సొమ్మసిల్లి పడిపోయాడు, అతడిని ఆసుపత్రికి తరలించే సరికే అతడు చనిపోయాడు. ఈ ఘటనలు గురించి తెలియగానే వైయస్ఆర్‌సీపీ నేతలు వారి కుటుంబసభ్యులను పరామర్శించడం, ఆ కుటుంబాలకు ఆర్థిక సాయంను అందచేయడం కూడా జరిగింది. ఆ కుటుంబాల పట్ల మా బాధ్యతను ఎక్కడా మరిచిపోలేదు. చివరికి వారి అంత్యక్రియల్లో కూడా పార్టీ నేతలు ఎంతో బాధతో పాల్గొని, ఆ కుటుంబాలను ఓదార్చడం జరిగింది.

**అమాయకుల ప్రాణాలను బలికొన్నది చంద్రబాబు కాదా?**

చంద్రబాబు గతంలో సీఎంగా ఉండి, గోదావరి పుష్కరాల సందర్బంగా తన ప్రచారయావతో 29 మందిని బలితీసుకున్నారు. ఇరుకుసందుల్లో సభలను పెట్టి, జనాలను ఎక్కువగా చూపాలనే ప్రయత్నంలో భాగంగా కందుకూరిలో ఎనిమిది మందిని



పొట్టనపెట్టుకున్నారు. అలాగే గుంటూరులో టీడీపీ తరుపున చీరెల పంపిణీ పేరుతో మహిళలకు ఆశచూపి, తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితిలో ముగ్గురు చనిపోయారు. చంద్రబాబు అసమర్థ పాలనలో తిరుపతి క్యూలైన్లలో ఆరుగురు భక్తులు మృతి చెందారు. వీరి కుటుంబాలకు చంద్రబాబు సమాధానం చెప్పాలి. ఈ మరణాలు చంద్రబాబు నిర్లక్ష్యం వల్ల జరిగిన హత్యలు కావా? తన వల్ల జరిగిన దారుణాలను చంద్రబాబు మరిచిపోయారా?

# తల్లికి వందనం పథకంలోభూ సమస్యలు పరిష్కరించుకోవాలి



మండల తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్

**చిలకలూరిపేట జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకంలో ప్రస్తుతం కొన్ని భూ సంబంధిత సమస్యలు తలెత్తినట్లు చిలకలూరిపేట రూరల్ మండల తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ పేర్కొన్నారు,గురువారం ఆయన మాట్లాడుతూ రూరల్ మండలంలో రీసర్వే పూర్తయిన రెవెన్యూ గ్రామాలలో జాయింట్ ల్యాండ్ పొజిషన్ మ్యాప్ (ఎల్ పి ఎం) కలిగిన లబ్ధిదారుల భూములకు సంబంధించి విస్తీర్ణంలు అధికంగా నమోదు కావడం వల్ల పథకం ప్రయోజనాల పంపిణీలో అనర్హులుగా చూపిస్తున్నట్లు గుర్తించామన్నారు. జాయింట్ ఎల్ పి ఎం కలిగిన రైతులు తమ పేరునున్న భూమిని తప్పనిసరిగా సింగిల్ ఎల్ పి ఎం గా మార్చుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. దీని వల్ల భూమి వివరాలు ఖచ్చితంగా నమోదవుతాయని తెలిపారు. తద్వారా తల్లికి వందనం పథకంలో న్యాయమైన విధంగా లబ్ధి అందించగలమని తెలిపారు. ఈ సబ్ డివిజన్ ప్రక్రియను పూర్తి చేసుకోవడానికి గరిష్ఠ గడువుగా ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ గడువు లోపు సబ్ డివిజన్ చేయించుకోని రైతులు, తల్లికి వందనం నిధులు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడే అవకాశముందని హెచ్చరించారు. ఇప్పటికే గ్రామాల వారీగా గ్రామ రెవెన్యూ అధికారులు బాధిత రైతులకు సమాచారం అందజేస్తున్నారని చెప్పారు. సంబంధిత పట్టాదారులు తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. భూమి వివరాలు స్పష్టత లేనిచో ప్రభుత్వ పథకాలు అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు.ప్రతి రైతు బాధ్యతగా వ్యవహరించి జూన్ 30 లోపు భూమిని సబ్ డివిజన్ చేయించు కోవాలని అన్నారు .ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం పథకం అమలులో స్పష్టత ఏర్పడి, అసలైన లబ్ధిదారులకు న్యాయంగా చేకూరే ప్రయోజనాలు అందించగలమని పేర్కొన్నారు.

# సాహసం చేయరా దళారి ప్రభుత్వ గృహాలు నేలమట్టం చేయరా?

**సున్నిపెంట జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** నీటిపారుదల శాఖ,డి 163 గృహం పూర్తిగా నేలమట్టం పట్టించుకోని సంబంధిత అధికారులు.. నంద్యాల జిల్లా సున్నిపెంట ప్రభుత్వ గృహం,డి 163,నీటిపారుదల నివాసిత గృహం పూర్తిగా నేలమట్టం చేసిన ఓ దళారి నుండిపెంట గ్రామంలో యదేచ్ఛగా కూల్చివేత? వీటిని నుండిపెంట ప్రభుత్వ గృహాలు అమ్మకాలు!!లక్షల్లో. రియల్ ఎస్టేట్ తరహాలో ఆ దళారి వ్యాపారంగా మారిన ప్రభుత్వ గృహాలుస్థలాలు ఆ వ్యాపారి ఆ వ్యాపారికి స్థలాలు ఇలాంటి ప్రభుత్వ గృహాలు అమ్మడం కొనడం ఒక ఆనవాయితీ అదే విధంగా ఒక ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి వాటర్ సప్లై లో పనిచేసే వ్యక్తి ఆ వ్యక్తి దగ్గర మూడు,లక్షల 50 వేలకు ప్రభుత్వ వాటర్ సప్లై చేసే రిటైర్డ్ ఉద్యోగి, పెన్షన్ దారిని,!!దగ్గర,!!క్రయ విక్రయాలు జరిగాయి,! దీనికి ఆ దళారి అధికార పార్టీ అవడం వలన!! డైరెక్టుగా రోడ్డు ప్రక్కల గల ఆ కోటర్! ని నేలమట్టం,చేయడం జరిగింది !,దీనికి కారణాలు ఏంటి! అధికార పార్టీ అంటే ప్రభుత్వ క్వార్టర్స్ నేలమట్టం చేయమని చెబుతోందా!!, అధికార పార్టీ ఏమైనా చెప్పిందా? చెప్పదు? కూడా ఈ ఎవరైతే? దళారులు ఉన్నారో వారు కనీసం పార్టీ నాయకులకు కూడా చెప్పకుండా ఇలాంటి!! గృహాలు నేలమట్టం చేయడం!ఇలాంటివన్నీ అధికార పార్టీకి తెలియకుండా?? జరుగుతున్నాయని?, వీళ్లు రెండు రోజుల,ముందుగా పార్టీలో జాయిన్ అయి? మేమున్నాం, అని ధీమాతో,, ఇలాంటి క్వార్టర్స్ ? నేలమట్టం చేయడం??సబబు కాదని పార్టీ ఒప్పుకోదని,, నివసించడానికి అనుగుణంగా ఉండే క్వార్టర్ ని ఫారెస్ట్ అధికారుల,ప్రమేయం లేకుండా, ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రమేయం,, లేకుండా స్థానిక ఎమ్మార్వో ప్రమేయం లేకుండా,, నివాసానికి అనుకూలమైన! గృహాన్ని ఎలా నేలమట్టం! చేస్తారు, అనే విషయాన్ని చూసి అందరూ ముక్కున వేలు వేసుకుంటున్నారు . ఇలాంటి విషయాలకు అధికార పార్టీ ఎప్పుడు ప్రోత్సహించదు అనే విషయాన్ని, ప్రజలందరూ,గమనించాలి?, అని అనుకుంటున్నారు?దళారి విభాగం?ఏదైతే ఉందో పార్టీ దగ్గర



కూర్చోబెట్టుకుని?అసలు ఏం జరుగుతుందో!,తెలుసుకునే బాధ్యత పార్టీ వైపున ఉంది! కాబట్టి అటువంటివారిని, గమనించి పార్టీ ఆలోచన చేయాలి ఆ వ్యక్తి, ఎవరో రేపు తెలుస్తుంది???

# చెరువు గర్భంలో సిసి రోడ్లు ఎలా వేస్తారు

**ఇరిగేషన్ జేఈ హనుమంతరావు**

**వేపాడ జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** చెరువు గర్భాల్లో సిసి రోడ్లు వేసి బిల్లులు చెల్లించమంటే ఎలా అని ఇరిగేషన్ ఏ.ఈ హనుమంతరావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ భవనంలో మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు (సతీష్) అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ జేఈ ఆలీ మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు సీసీ రోడ్లకు రూ. 2కోట్ల వరకు నిధులు విడుదల చేయడం జరిగిందని, మొదట విడతగా రూ.70 లక్షల వరకు బిల్లులు మంజూరు చేసామని ఇంకా రూ. కోటి పైగా బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా వావిలపాడు గ్రామ సర్పంచ్ బీల రాజేశ్వరి కలుగజేసుకొని సీసీ రోడ్డుకు బిల్లు చెల్లించలేదని ప్రజలకు సీసీ రోడ్లు వేస్తే బిల్లు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు.ఈ విషయమై స్పందించిన ఇరిగేషన్ జె.ఈ హనుమంతరావు మాట్లాడుతూ పంచాయతీ బాడీ మీ చేతిలో ఉందని మీకు నచ్చినట్లు తీర్మానం చేసుకొని చెరుకు గర్భంలో సిసి రోడ్లు వేస్తే ఎలా అని పత్రికలో వచ్చిన వార్తకు స్పందించి జిల్లా అధికారులు ఆదేశాల మేరకు వచ్చి





పరిశీలించామని, అది చెరువులో ఉందని రెవిన్యూ అధికారులు నిర్ధారణ చేశారని అలాంటప్పుడు మమ్మల్ని నిలదీస్తే ఎలా అవుతుందని జవాబు ఇచ్చారు. అలాగే జీఓ. నెంబర్ 188 అనుసరించి ఎవరైనా చెరువు గర్భాల్లో ఆక్రమించిన ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన ఇష్టానుసారంగా వినియోగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.అలా అయితే గ్రామానికి చెందిన కృష్ణరాజు చెరువులో చెరువు గర్భంను చాలా మంది ఆక్రమించారని ఆ అక్రమణలను తొలగించాలని వావిలపాడు సర్పంచ్ బీల రాజేశ్వరి



చెప్పగా అది రెవెన్యూ అధికారులు చేసే పనని రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తే ఆక్రమణలు తొలగిస్తారన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శి తీర్మానం కూడా చెరువు గర్భంలో సిసి రోడ్డు నిర్మిస్తున్నట్లు రాయలేదని అలాంటప్పుడు మీరు ఎలా చెరువు గర్భంలో సిసి రోడ్డు వేశారని,ప్రజలకు అవసరం ఉందని నెపంతో చెరువు గర్భాన్ని ఆక్రమిస్తే సహించేది లేదన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఈ విషయం మా చేతుల్లో ఏమీ లేదని ఈ విషయమై జిల్లా అధికారులకు నివేదిస్తామని కరాకండిగా చెప్పేశారు.



## జూలై 7 ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిటీ జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** రాజంపేట/అర్గొండ: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ముప్పై సంవత్సరాల క్రితం మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ప్రారంభమైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఉద్యమం, అనేక త్యాగాలు, విజయాల ద్వారా ఇప్పుడు అన్ని వర్గాల ప్రజల కోసం మానవతా ఉద్యమంగా రూపాంతరం చెందిందని ఎమ్మార్పీఎస్ పర్యవేక్షకుడు మంథని సామెల్ మాదిగ తెలిపారు. శుక్రవారం రాజంపేట మరియు అర్గొండ గ్రామాలలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా, రాబోయే జూలై 7న జరిగే ఎమ్మస్సీ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్ల లో అన్ని వర్గాల ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించాలని సామెల్ మాదిగ పిలుపునిచ్చారు. గ్రామాలు డప్పులతో దద్దరిల్లేలా ఎమ్మార్పీఎస్ మరియు దాని అనుబంధ విభాగాలైన మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్, మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్, మాదిగ యువ సేన, మాదిగ మహిళా సంక్షేమ సమితి వంటి విభాగాలు ఇప్పటి నుంచే చురుకైన కృషి చేయాలని సూచించారు. సమావేశంలో, మండల స్థాయిలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా సంస్థ యొక్క సామాజిక లక్ష్యాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, గ్రామీణ స్థాయిలో ఉద్యమాన్ని విస్తరింపజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మహిళా విభాగం నాయకురాలు సట్టిగారి లక్ష్మి మాదిగ, సీనియర్ నాయకులు కొత్తోల్ల యాదగిరి మాదిగ, కొత్తూరు సాయిలు మాదిగ, సాయి వరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం పోరాడుతూ, సమాజంలో న్యాయం మరియు సమానత్వం కోసం కృషి చేస్తోందని సామెల్ మాదిగ వివరించారు. ఈ ఉద్యమం మాదిగ సమాజంతో పాటు ఇతర వెనుకబడిన వర్గాలకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## చెట్టు నుంచి జారి పడి వ్యక్తి మృతి

కొయ్యూరు సిఐ."పి. వెంకటరమణ "



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** చెట్టు పుట్టు నుంచి తేనే తీసే క్రమంలో ఒక వ్యక్తి చెట్టు నుండీ జారి పడి మృతి చెందినట్టు సర్కిల్ ఇనస్పెక్టర్ పి.వెంకటరమణ తెలిపారు.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యూరు మండలం మంప పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న భూదరాళ్ళ పంచాయితీ బాలరేవుల కు చెందిన మొట్టడం రాజబాబు (31) చెట్టు నుంచి తేనే తీసే ప్రయత్నం లో చెట్టు ఎక్కుతుండగాప్రమాదశాత్తు కాలు జారి పడిపోవడంతో తీవ్రంగా గాయపడినట్టు తెలిపారు.గ్రామస్తులు సహకారంతో స్థానిక పిహెచ్ సి లో వైద్యం అందించగా విశాఖ తరలించాలని ఆదేశించడంతో అతనిని అక్కడకు తీసుకువెళ్లి వైద్యం అధించినా రాజబాబు వైద్యం పొందుతూ శుక్రవారం మృతి చెందినట్టు సి తెలిపారు. సి ఐ ఆదేశాల పై రాజబాబు అన్నా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏ ఎస్ ఐ సుబ్రమణ్యం తెలిపారు.

## యోగా డే ను విజయవంత చేయండి

మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని





**చిలకలూరిపేట జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ వ్యాప్తంగా జరగనున్న 11వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని,మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచనలతో నేడు ఉదయం 5 గంటలకు స్థానిక ఎన్.అర్.టి సెంటర్ లోని రైతు బజార్ నందు వేలాది మందితో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగా సమ్మేళనానికి ప్రజలు తరలిరావాలని, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని కూటమి పార్టీ నాయకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మేళనంలో ప్రజలు, పుర ప్రముఖులు, అధికారులు, కూటమి నేతలు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై, యోగా విశిష్టతను అవగాహన చేసుకోవాలని అన్నారు. శిక్షణ పొందిన యోగా నిపుణులచే, భారీ ఏర్పాట్లతో నిర్వహిస్తున్న యోగా దినోత్సవానికి ప్రతిఒక్కరూ పాల్గొని, విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. తదుపరి కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా. మున్సిపల్ టిడిపి పక్ష నేత గంగా శ్రీనివాసరావు. కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలీ.జంగా సుజాత. కూనల ప్రమిల.రాయని హరిత. సాయి తిరుమల. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్. పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దు మాల రవి. తోట బ్రాహ్మ స్వాములు.అబ్దుల్ మజీద్.మురుకొండమల్లిబాబు.అజరుద్దీన్.షేక్ రసూల్.మద్ది బోయిన శివ.షేక్ అల్లా బక్షు.పిల్లి కోటి.బీజేపీ నాయకులు జయరామిరెడ్డి .కస్తూరి వెంకటేశ్వర్లు.తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికలు హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి "జంపా వెంకటరమణ"

**జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తుందని మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జంపా వెంకటరమణ యూనిట్ ఇంచార్జ్ గాలి చిన్నారావు బూత్ కమిటీ ఇన్చార్జ్ దేముడు మాతే గణేష్ అన్నారు. శుక్రవారం మండలంలో కొమ్మిక పంచాయతీ గంగవరం గ్రామంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జి గిడ్డి



ఈశ్వరి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తామని చెప్పిన విధంగా నేడు తల్లులు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు కోటమీ ప్రభుత్వం కృతనిత్యంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ మహిళా కార్యకర్త కినిబిరి వరలక్ష్మి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన సూపర్ సిక్స్ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని అన్నారు. దీనిలో భాగంగా రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గంగవరం ప్రజలు గత ప్రభుత్వంలో వైసిపి పార్టీకి ఓట్లు వేసి ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా నిలిచిపోయారని ప్రభుత్వం అండగా నిలిచేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు గంగవరం గ్రామస్తులకు ప్రభుత్వ పథకాలు కంటే ప్రధానంగా రహదారి ముఖ్యమని ఈ విషయాన్ని ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో చెక్కా చంటిబాబు బంధువుల రమేష్ రాంబాబు కర్రయ్య దేవత శ్రీను గుమ్మ చంటిబాబు యూనిట్ ఇన్చార్జి లోపల సింహాచలం కూడా పోతురాజురాజు బాబు రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## నర్సిపురంటిడిపి కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర.



**పార్వతిపురం మన్యం జిల్లా ప్రతినిధి జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** దత్తమహేశ్వరరావు పార్వతీపురం పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త సంతోష్ కుమార్ ను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర గురువారం మధ్యాహ్నం పరామర్శించారు. ఇటీవల ప్రమాదంలో కాలికి గాయం కావడంతో సంతోష్ కుమార్ ఇంటి దగ్గరే ఉంటున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర నర్సిపురంలో సంతోష్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిని, కాలిగాయం గురించి వివరాలడిగి, అవసరమైతే మంచి వైద్యం చేయిస్తానని అతనికి హామీ ఇచ్చారు. కార్యకర్తలను సొంత మనుషుల్లాగా చూసుకునే ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఉదారత పట్ల సంతోష్ కుమార్ తో పాటు అతని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి..

రాయపురెడ్డి రాజా స్ఫూర్తి ప్రశంసనీయం..



**ఐ. పోలవరం జూన్ 20 (అఖండ భూమి న్యూస్):** సీఎం చంద్రబాబు నాయుడు పేదరిక నిర్మూలన కోసం 'మార్గదర్శి బంగారు కుటుంబం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సంపన్న కుటుంబాలు అణగారిన వారికి మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని సృష్టించడానికి కూటమి ప్రభుత్వం అడుగులు వేసే ప్రక్రియలో భాగంగా పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సేవా మనస్తత్వంతో ఉన్న సంపన్న కుటుంబాలు పేద కుటుంబాలను దత్తత తీసుకోవడమే ప్రధాన లక్ష్యం లో భాగంగా బంగారు కుటుంబానికి ఐ. పోలవరం మండలం బాణాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు రాయపురెడ్డి రాజా బాటలు వేసారు. మార్గదర్శి బంగారు కుటుంబాల ద్వార ఐ. పోలవరం మండలానికి చెందిన ఆరుగురు విద్యార్థులను దత్తత తీసుకుని చదివిస్తానని హామీ ఇచ్చారు. మురమళ్ళ శాంతినికేతన్ స్కూల్లో నలుగురు విద్యార్థులను, రవి కాలేజీలో ఇద్దరు విద్యార్థులను చదివించి వారు బాగోగులను చూసుకుంటానని మీడియా కు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పెద్దలు ఆయనను అభినందించారు.

